సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 20, జనవరి 2025 | 8 పేజీలు

## ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు





- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి
- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

వివరాలు 7లో..




# ఆదరణ కోల్పోతున్న సర్కారు బడులు

- సమస్యల ఒడి... సర్కారు బడి...
- 2:1 నిష్పత్తితో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులు నిల్
- మూతబడే దశలో ప్రభుత్వ పాఠశాలలు
- వేల కోట్లు వెచ్చిస్తోన్నా... సౌకర్యాలు అంతంత మాత్రమే...
- డిప్యూటీ డీఈవో, రెగ్యులర్ ఎంఈవోలు లేక కొరవడిన పర్యవేక్షణ :
- సర్కారు బడులపై సన్నగిల్లుతోన్న నమ్మకం
- ప్రైవేట్ బడులను ఆశ్రయిస్తున్న తల్లిదండ్రులు




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయి. భావి పౌరులను తీర్చిదిద్దాల్సిన పాఠశాలలు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రభుత్వం ఏటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తోన్నా బూడిదలో పోసిన పన్నీరవుతోంది... ప్రభుత్వ నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం వంటి కారణాలు ఈ దుస్థితికి తీసుకొచ్చాయి. "ప్రాథమిక విద్య ప్రతి చిన్నారికి అందించాలి. ప్రతి గ్రామం. తండా, ఇతర ఆవాసాల్లో ఒక్క పాఠశాల కూడా మూతపడొద్దు... మూతబడ్డ బడులను ప్రారంభించి విద్యార్థులు పాఠశాలలకు వచ్చేలా చూడాలి... ఉపాధ్యాయులను కేటాయించాలి... సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అన్న విద్యార్థుల సంఖ్య తగ్గి ఆదరణ కోల్పోతున్న తరుణంలో సర్కారు బడులపై నమ్మకం పెంచేలా కృషి చేయాలని... పేద పిల్లల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించి భవిష్యత్తుకు బాటలు వేయాలనే ప్రభుత్వ నిర్ణయంతో ఉపాధ్యాయులు లేక బోధన సరిగా జరగక గాడి తప్పిన పాఠశాలలకు ఇకపై మంచి రోజులు రానున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆశించారు.

2లో



## గ్రామ,వార్డు సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు

7లో



## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

- అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు
- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- రేషన్ కార్డులు , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్ వెరిఫికేషన్, గ్రామ సభల పై ఆదివారం అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ , స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యచందన , సీఈఓ నాగలక్ష్మి ,ఆర్ డి ఓ లు,తహసీల్దార్ లు , వ్యవసాయ శాఖ అధికారి , సివిల్ సప్లై, ఎంపిడిఒ, వ్యవసాయ అధికారులు,ఎంపీవో లు , మున్సిపల్ కమిషనర్, లతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారుల సందేహాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ నివృత్తి చేసారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సర్వే పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభ లకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుండి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీ లో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు.

2వ పేజీలో...

## అడ్డగోలుగా ఉపాధి పనులు





- రైతు అనుమతి లేకుండానే పొలంలో పనులు
- పొలం మధ్యలో కాలువ తీపిచ్చిన వైనం
- పొలం మధ్యలో కాలువ తీయడంతో వరద నీరు పొలంలోకి వస్తున్న వైనం

ముదిగొండ, సూర్య (మేజర్ న్యూస్) : ఉపాధి హామీ పనులు పనిలేని కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు రైతులకు మంచి జరగాలని ఉద్దేశంతో ప్రారంభించినవి. కానీ కొందరి అత్యుత్సాహంతో వీటి ఉద్దేశం మారిపోతుంది. లెక్క చూపించడానికి పనులు చేస్తున్నారని అపవాదు నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కోట్నాల శివ బ్రహ్మచారి రైతు పొలంలో ఆ రైతు అనుమతి లేకుండానే కాలువ తీశారు. రైతులకి పనులు చేపించాలంటే ముందుగా రైతులు అనుమతి తీసుకుని ఆ పొలంలో పనిచేయాలి.

2వ పేజీలో...

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి



- సమిష్టిగా రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు కృషి చేద్దాం
- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2లో

సూర్య
www.suryaa.com
సోమవారం 20, జనవరి 2025

# ఆదరణ కోల్పోతున్న సర్కారు బడులు

మొదటి పేజీ తరువాయి

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంతో మూతబడ్డ పాఠశాలలు తెరుచుకుంటాయని అనుకున్న వారికి నేటికీ నిరాశే మిగిలింది. ఎందరో మేధావులను, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు, వ్యాపార వేత్తలను, అందించిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులు చేరక మూతబడే దశకు చేరుకున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ బాగా తగ్గడంతో మండలంలో పలు పాఠశాలలు మూతబడే దశకు చేరుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఎన్నో రకాల నదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తున్నప్పటికీ విద్యార్థులు లేక పాఠశాలలు వెలవెలబోతున్నాయి. వివరాల్లోకి వెళితే... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వాపురం మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు 42 ఉండగా, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేట్ పాఠశాలలు కేవలం 6 మాత్రమే ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 1,100 పైచిలుకు విద్యార్థులు కలిగి ఉంటే 42 కలిగిన ప్రభుత్వ పాఠశాలలు 1నుంచి 5వ తరగతి వరకు 1,070, ఆరు, ఏడు తరగతుల్లో 120, ఆపైన 8, 9, 10 తరగతుల్లో 729 కాగా, మొత్తం 1,919 కలిగి ఉన్నారు. విద్యార్థుల సంఖ్య మండల పరిధిలో ఉన్న పాఠశాలలో 186 మంది ఉండాల్సిన బోధకులు, 153 భర్తీ చేయగా 33మంది అధ్యాపకులను తిరిగి నియమించాల్సి ఉంది. అన్నీ ఉన్నా అంగట్లో శని అన్నట్లు అశ్వాపురం మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆదరణ కోల్పోయి ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల శాతం ఎక్కువ మోతాదులో నమోదు కావటం విద్యా వ్యవస్థ, భ్రష్టు పట్టిందనడానికి ఇదొక నిదర్శనం.



## సమస్యల ఒడి... సర్కారు బడి...

ప్రభుత్వ బడులు నానాటికీ కునారిల్లుతున్నాయి. ఇక్కడ విద్యార్థులకు సదుపాయాలు లోపించాయి. పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరాయి. దీంతో కొన్నిచోట్ల పంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. పాఠశాల నిర్వహణకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా అనుకున్న ఫలితాలు రావడంలేదు. ప్రభుత్వ పాఠశాలలపై నిత్యం పర్యవేక్షించాల్సిన వ్యవస్థ కూడా పటిష్టంగా లేకపోవడం కూడా దుస్థితికి కారణమవుతోంది. దీంతో విద్యా ప్రమాణాలు రోజు రోజుకూ దిగజారుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో పాఠశాలల పర్యవేక్షించే ఎంఈఓ, డిప్యూటీ డీఈవో వంటి పోస్టులు కూడా ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉండటం గమనార్హం. తాగునీరు, విద్యుద్దీకరణ, చిన్న చిన్న మరమ్మతులు, మూత్ర శాలల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా పనులు వివిధ దశల్లోనే ఉన్నాయి. పర్యవేక్షణ లోపంతో పురోగతి లేదు.

## వసతులున్నా... పురోగతి శూన్యం...

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతోపాటు, నాణ్యతమైన విద్యను బోధించే ఉపాధ్యాయులు కలిగి ఉన్నారు. విద్యార్థులకు కావలసిన ఆట స్థలం, పీఈటీ, ఎస్ఏ, ఎస్ జీటీ, తెలుగు పండిట్స్ తో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ప్రభుత్వ అందిస్తుంది. దాంతోపాటు విద్యార్థులకు మిడ్ డే మీల్స్ అందిస్తూ ఎన్నో సదుపాయాలు కల్పిస్తూ లక్షల రూపాయలను ప్రభుత్వ ఉపాధ్యాయులకు నెలసరి వేతనాలు చెల్లిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తూ ఉన్నత శిఖరాలకు వెళ్లేలా వారిని ప్రయోజకులు చేయాలని ప్రభుత్వం తాపత్రయ పడుతున్నా కూడా పురోగతి మాత్రం కనిపించడంలేదని అర్థమవుతోంది.

## ప్రైవేట్ పాఠశాలల పనితీరు అస్తవ్యస్థం :

మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులున్నా... విద్యాశాఖ నిబంధన ప్రకారం ఉండాల్సిన సరైన వసతులు లేకపోవడంతో పాటు, వాటి ఆట స్థలం, శానిటేషన్, అర్హతగల టీచర్స్ లేకపోవడం, ఫీజులు అధిక మొత్తంలో వసూలు చేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై పెనుభారం పడుతోంది. అయినా కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం సన్నగిల్లడంతో ఈ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పవచ్చు. ఇకనైనా నిబంధనలు ఉల్లంఘించి నడుస్తోన్న ప్రైవేట్ పాఠశాలలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారిస్తే ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజన, పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలవైపు వెళ్లే అవకాశం ఎంతైనా ఉందని ధ్యానంతులు, మేధావులు అభిప్రాయ పడుతోన్నారు.

# గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 21 నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని , రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కై దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఇంకా మిగిలిన ఫీల్డ్ వెరిఫికేషన్ రెపటి లోగా పూర్తి చేయాలి,గ్రామ సభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాల లో దరఖాస్తులు చేసుకోవచ్చు.రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి





**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** సమన్వయంతో పనిచేసి కొత్తగూడెం పట్టణాన్ని ప్రమాద రహిత పట్టణంగా తీర్చి దిద్దుదామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్ పి రోహిత్ రాజ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ లోని ఫంక్షన్ హాల్ లో ఆదివారం అవగాహనా సదస్సును నిర్వహించారు.కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని సీఐలు,ఎస్సైలు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లు పాల్గొన్నారు. ముందుగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కొత్తగూడెంలో ట్రాఫిక్ సమస్యను,పార్కింగ్ సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడంలో పోలీసు వారు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని కోరారు.అదే విధంగా జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా కొత్తగూడెం పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు ముఖ్యమైన ప్రదేశాలలో చేయవల్సిన మార్పుల గురించి,ట్రాఫిక్ సిగ్నల్స్ నిరంతర పనితీరు, సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి వివరించారు. అదేవిధంగా జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కలిగి ఉండి జిల్లా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కొత్తగూడెం పట్టణ వ్యాప్తంగా నూతనంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామన్నారు. వ్యాపారస్తులు,ఆటో డ్రైవర్లు,పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీస్ వారి సూచనలను పాటించాలన్నారు.అన్ని శాఖల వారు సమిష్టిగా ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.అనంతరం జాతి రోడ్డు భద్రత మాస ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సదస్సులో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, తహసీల్దార్ పుల్లయ్య, ఆర్టీవో వెంకటనారాయణ, ఆర్ అండ్ బి డి ఈ, నాగేశ్వర్ రావు, కమిషనర్ శేషాంజనస్వామి, ఆర్టీసీ డిపో మేనేజర్, వేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, రమణమూర్తి, వి మల్లికార్జునరావు, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, పల్లపోతు సాయి, అబిద్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, రత్నకుమారి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఉపాధి పనులు

మొదటి పేజీ తరువాయి

కానీ అవేమీ పట్టకుండా రైతుకి కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా పొలం మధ్యలో కాలువతో తవ్వించారు. తరువాత పొలం చూసుకున్న రైతు నా పొలంలో కాలువ ఎందుకు తీపించారని అడగగా అక్కడ గతంలో కాలువ ఉంది అందుకే తీపించాము అని సెక్రెటరీ చెప్పారు. ఇది నా పట్టా భూమి ఇక్కడ ఎలాంటి కాలువలేదు నా పొలంలో పనులు చేయించాలంటే నా అనుమతి లేకుండా ఎలా చేర్పిస్తారని నిలదీసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని అనటంతో మరల కాలువ పూడిపిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు కాలువ పూడ్పించలేదు. సాగర్ నీరు ఆ కాలవకుండా వెళుతూ వరద నీరు పొలంలోకి చేరి పంట నష్టం జరుగుతున్నది. అయినా కానీ ఇప్పటివరకు కాలువను పూర్పించలేదు. దీంతో వరద నీరునాపొలం గుండా వెళుతూ పంట నష్టం జరుగుతుందని రైతు లబోదిబోమం టున్నాడు. ఉన్నతాధికారులైన ఈ సమస్యపై దృష్టి సారించి రైతుపోలంలో తీసిన కాలువను తక్షణమే పూడ్పించి రైతుకు నష్టపరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైనది

## పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉపేందర్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఎస్సీ వర్గీకరణ (ఎబిసిడిల) కు పౌర హక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర నాయకులు ఎస్.ఉపేందర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఆదివార స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ఎస్సీ వర్గీకరణ అంశం వివాదస్పదంగా మారడం శోచనీయమన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వాల అవకాశవాద రెండు నాలుకల ధోరణి వల్ల మరింత వివాదాస్పదం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వివాదానికి కారణమైన పాలకుల వైఖరిని ఎడగట్టటం కోసం ఆయా సంస్థలు షంయమనం పాటించాలని కోరారు. అసెంబ్లీలో చట్ట బద్ధత తీసుకురావాల్సిన అవసరం కాంగ్రెస్ పై ఉందని ఆయన అన్నారు.

# ప్రజావాణి రద్దు



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సంక్షేమ పథకాలు అమలులో భాగంగా చేపడుతున్న సర్వేలో జిల్లా అధికార యంత్రాంగం అంతా నిమగ్ధమై ఉన్నందువలన సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐడిఓసి కార్యాలయానికి రావద్దని సూచించారు.

# గుడారాలు తొలగించడం అమానుషం..

### సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము..




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లు లేని నిరుపేదలు నిరుపయోగంగా పడి ఉన్న రెండు పడకల ఇళ్ల పై గత 15 రోజులుగా గుడారాలు వేసుకొని నివసిస్తున్న క్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు పోలీసులను ఉసుగొలిపి పేదల గుడారాలను తొలగించడం పై సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అమర్లపూడి రాము తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పట్టించుకోలేని రెవిన్యూ అధికారులు గూడు లేని పేదవారు గుడారాలు వేసుకుంటే దౌర్జన్యంగా తొలగించడం అమానుషమన్నారు. ఈ క్రమంలోనే ఇల్లు లేని నిరుపేదల జాబితాను తీసుకున్న రెవిన్యూ అధికారులు ఇప్పటికైనా ఇళ్ల స్థలంతో పాటు ఇంటిని కూడా నిర్మించి ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణానికి రెవిన్యూ అధికారులు పూర్తిగా సహకరించి నిరుపేదలకు గూడును కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకురాలు తోడెం దుర్గమ్మ, మండల మాస్ లైన్ నాయకులు పండురి వీరబాబు, రొక్కాల అనిల్, జుంజునూరి నాగరాజు, ముక్తేశ్వరి, గంగాధర నాగమణి,దాసరి సుజాత,నాగవల్లి తదితరులు పాల్గొన్నారు.

# లోన్ యాప్ యజమాన్యం వేధింపులు... యువకుని బలన్మరణం

### మృతుని మొబైల్ డేటాను హైజాక్ చేసిన లోన్ యాప్ యజమాన్యం

### కుటుంబ సభ్యుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేస్తామని బెదిరింపులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** లోన్ యాప్ ద్వారా లక్ష రూపాయల లోన్ తీసుకున్న ఒక యువకుడు రూ 50 వేలు కట్టి మిగతా డబ్బులను కట్ట పోయేసరికి లోన్ యాప్ యజమాన్యం ఆ యువకుడ్ని అనేక విధాలుగా వేధించడంతో మనస్తాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ ఉదంతం ఇల్లందు పట్టణంలో జరిగింది. వివరాల్లోకి వెళితే ఇల్లందు పట్టణం లోని రెండవ నెంబర్ బస్తీకి చెందిన సంతోష్ లోడ్ అనే యువకుడు ఐటిఐ ద్వారా డిజిల్ మెకానికల్ చేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తునాడు. ఇదే సమయంలో లోన్ యాప్ ఆయనకు తారసపడింది. లోన్ తీసుకొని బెట్టింగ్ ల ద్వారా డబ్బు సంపాదించవచ్చునని అనుకున్నాడు. ఈ నేపథ్యంలో రూ 1లక్ష లోన్ తీసుకొని రూ 50 వేలు కట్టారు. మిగతా డబ్బులు అంచలంచలుగా కడదామని అనుకుంటుండగా యాప్ యజమాన్యం అనేక రకాలుగా మానసిక వేధింపులకు పాల్పడింది. లోన్ తీసుకున్న సమయంలో అతని ఫోన్ డేటాను యాజమాన్యం హైజాక్ చేసిందని, అందులో ఉన్న కుటుంబ సభ్యుల ఫోటోలు, కాల్ డేటా ఉన్నదని, లోన్ చెల్లించకపోతే కుటుంబ సభ్యుల ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి సోషల్ మీడియా, వివిధ గ్రూపులో అప్లోడ్ చేస్తామని యాప్ యాజమాన్యం హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో ఆ యువకుడు భయాందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి ముందు సంతోష్ సూసైడ్ నోట్ నోట్లో తెలిపిన వివరాల ప్రకారం తాను లోన్ యాప్ ద్వార లక్ష రూపాయలు తీసుకొని తిరిగి బెట్టింగ్ యాప్ లో పెట్టి మోసపోయానని అంతేకాకుండా తన పిన్ని చిట్టి డబ్బులు రూ 70 వేలను కూడా బెట్టింగ్ లో పెట్టి మోసపోయానని తెలిపారు. మరణ అనంతరం తన మొబైల్ ను పిన్నికి అప్పజెప్పాలని కోరారు. సంతోష్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఇల్లందు సబ్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు వద్దుగూడెం లో అధికారులు నిర్వహిస్తున్న సర్వేను కొత్వాల ఆదివారం పరిశీలించారు.మున్సిపల్ కమీషనర్ కే సుజాత తోపాటు ఇంటింటికి వెళ్లి ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులులపై వివరించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. గత ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఒకే దఫా రూ 2 లక్షల రుణమాఫీ చేశారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు, రేషన్ కార్డులు పంపిణి, రైతులకు ఎకరాకు రూ 12 వేల రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలు ప్రారంభించనున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి మద్దతు పలకాలని కొత్వాల కోరారు. అనంతరం వద్దుగూడెం లో పర్యటించిన కొత్వాల ను, మున్సిపల్ కమీషనర్ కే సుజాత ను మహిళలు శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సుజాత, మేనేజర్ ఎల్ వి సత్యనారాయణ, చావా రవి, ఎస్ కే యాసిన్, ఎస్ కే మౌలాబీ, సీనియర్ కాంగ్రెస్ ఎస్‌విఆర్‌కే ఆచార్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు చింత నాగరాజు, నందిగామ జయరాజు, కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్, ఎస్‌కే ఖాసీం, సోములపల్లి సత్యనారాయణ, మహబూబ్, షహనాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# లోతు వాగు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలవరిధిలోని తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ సమీపంలో నిర్మించనటువంటి లోతు వాగు పనులను శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతు వాగు పై బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా గిరిజనులు వర్షాకాలం రాకపోకలు నిలిచిపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని దానిలో భాగంగా సుమారు రూ 2కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వంతెన నిర్మాణ పనులు వేగవంతంగా నిర్మించాలని సంబంధిత గుత్తేదారుకు తెలియజేస్తూ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా పర్యవేక్షణ చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓణీల వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** జిల్లాలోని బూర్గంపాడు మండలం పోలవరం గ్రామంలో మాజీ జెడ్పిటిసి బుట్టా విజయ గాంధీ సోదరుడు హరికృష్ణ సుమిత్ర దంపతుల కుమార్తె మోక్షిత ఓణీల వేడుక లో జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేడుకలో పాల్గొన్న ఆయన సన్నిహితులను ఆప్యాయతతో పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామ కొండ రెడ్డి,రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# ఇల్లందులో ఆటో డ్రైవర్ సుమంత్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే




### మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, టిఆర్ఎస్ జిల్లా నాయకులు దిండిగల రాజేందర్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ఒకటవ వార్డులో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న రెడ్డబోయిన సుమంత్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్య నేననీ ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్ అన్నారు. ఆటో కిస్తీ డబ్బులు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న రెడ్డబోయిన సుమంత్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దిండి గల రాజేందర్ మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆటో కార్మికుల ఆత్మహత్యలకు దారి తీసేలా ఉందని, మృతి చెందిన సుమంత్ తాను ఆటో కొనుగోలు కోసం ఫైనాన్సర్ల వద్ద తీసుకున్న కిస్తీలు కట్టలేక తనువు చాలించాడని పేర్కొన్నారు. ప్రభుత్వం అనాలోచిత చర్యతో మహిళలకు ఉచిత బస్సు సర్వీసులను ఏర్పాటు చేసి ఆటో కార్మిక కుటుంబాలను రోడ్డున పడవేసిందని విమర్శించారు. సుమంత్ కుటుంబం పెద్దదిక్కును కోల్పోవడంతో ఇద్దరు ఆడపిల్లలు, భార్య బ్రతుకు తెరువు అగమ్య గోచరంగా తయారైందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే మృతునికి రూ 10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్న కార్మికులకు రూ 12 వేలు ప్రతినెల చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు రాజేందర్ ఆత్మ కమిటీమాజీ చైర్మన్ బాఉ సింగ్, రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, సోషల్ మీడియా నాయకులు సత్తాల హరికృష్ణ, హరిప్రసాద్,సురేష్, పట్టణ నాయకులు రాజపల్లి శ్రీను, చాంద్ పాషా, సనా రాజేష్ సత్యనారాయణ, మండల నాయకులు దేరంగుల పోశం తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన్న వేడుకకు హాజరైన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ వైస్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పుప్పాల నరసింహారావు కుమారుని అన్నప్రాసన్న వేడుక కు హాజరైయ్యారు. మండలంలోని బేతాళపాడు గ్రామంలో జరిగిన ఈ వేడుకలో వెంకటరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకురి వంధునాదన్ రావు, చలమల నరసింహారావు, చౌడం లక్ష్మీనారాయణ,ధర్మరాజుల వెంకట నారాయణ, బాలాజీ, టిఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే





**కొత్తగూడెం, అర్బన్ సూర్య ( మేజర్ న్యూస్)-** పట్టణ ఆర్యవైశ్య మహాసభ రూపొందించిన క్యాలెండర్ ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఇటీవల ఆవిష్కరించారు. పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైశ్యులు వ్యాపార రంగంతో పాటు ఇతర రంగాల్లో కూడా అభివృద్ధి చెందాలని కోరారు. వైశ్యులు వ్యాపారం చేయడంతో పాటు దానధర్మాలు చేయడంలో కూడా అగ్రాభాగాన ఉంటారని తెలిపారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణ అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందుకు వైశ్యులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కంభంపాటి రమేష్, కంభంపాటి దుర్గాప్రసాద్, మిట్టపల్లి పాండురంగారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కోదుమూరి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, పట్టణ కమిటీ కార్యదర్శి కోదుమూరి సురేష్, వసుంధర షాపింగ్ మాల్ అధినేత తాటిపల్లి శంకర్ బాబు, దాచేపల్లి వెంకటేశ్వరరావు, కూర శ్రీధర్, గునిపాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని పట్టణ కమిటీ అధ్యక్షుడు దారా నరేష్ పట్టు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ

## జర్నలిస్టులు సమాజానికి ఆదర్శప్రాయులు : ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** నిత్యం సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని, సమాజానికి, ప్రభుత్వం నాకు దిక్సూచి లాంటివారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బయ్యారం ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ నెం 348/2021 కార్యాలయంలో, 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం పాల్గొని, క్యాలెండర్ ఆవిష్కరణ చేసి మాట్లాడారు. మండలంలో 2021 సంవవత్సరంలో బయ్యారం -ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంతో సఖ్యతగా ఉంటూ , ఇండిపెండెంట్ గా అన్ని వర్గాల వారి వార్తలను ,నిత్యం ,అందిస్తూ జిల్లాలో పలు సంఘాలకు, అధికారులకు,ఆదర్శంగా నిలుస్తూ ఉన్నారని, ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులను, అధ్యక్షులను, కమిటీ వారినిఅభినందించారు. బయ్యారం ప్రెస్ క్లబ్ సంఘానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రెస్ క్లబ్ క్యాలెండర్ కు సహకరించిన దాతలు,నాయకులు భూక్య ప్రవీణ్ నాయక్ ,తిరుమల ప్రభాకర్ రెడ్డి, చెరుకుపల్లి నరేందర్, మండ నాగరాజు, షేర్ వెంకన్న ,చెరుకుపల్లి నరసయ్య ,నాగమణి, పెద్దినేని వెంకటేశ్వరరావు, పోతుగంటి సుమన్, గుంజా వీరస్వామి,తమ్మిశెట్టి వెంకటపతి ,వీరబోయిన సంపత్, కవిత, వేల్పుల శ్రీనివాస్, సూరం సుధాకర్ రెడ్డి , ఎర్రిపోతుల మధూకర్ రాజ్,తదితరులను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారిని శాలువాలతో ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలోబయ్యారం ప్రెస్ క్లబ్,గౌరవ సలహాదారులు నాయిని ఇంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పగడాల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ సభ్యులు,షేక్.జిలాని, బాణోత్ స్వామి ,ప్రకాష్ ,సతీష్, కపిల్, సందీప్ ,వినయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ సిడ్స్ మిరప రకాలతో రైతులకు కనకవర్షం

## యశిక రకం విత్తనాలతో అధిక దిగుబడి

## రైతు ప్రదర్శన నిర్వహించిన శ్రీరామ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని మాచిన పేట గ్రామంలో శ్రీరామ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు తమ కంపెనీ యశిక హైబ్రిడ్ మిరప రకాన్ని సాగు చేసిన భూక్యా కోటేశ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు.శ్రీరామ సీడ్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ మాధవ రెడ్డి రైతులతో మాట్లాడుతూ శ్రీరామ రకం విత్తనాలను ఎంపిక చేసుకొని పంటలు సాగు చేయడంతో అధిక దిగుబడి పొందవచ్చునని,భూక్యా కోటేశ్వరరావు శ్రీరామ సీడ్స్ కంపెనీ యశిక మిరప రకం విత్తనాలను సాగు చేసారని తెలిపారు.శ్రీరామ సీడ్స్ కంపెనీ ఎటువంటి వాతావరణ పరిస్థితులనైనా తట్టుకుంటుందని, తెగుళ్ళ బెడద ఉండదని,దీంతో రైతులకు పెట్టుబడి తక్కువ అవుతుందన్నారు.పెట్టుబటి భారం తగ్గి అధిక దిగుబడి పొందవచ్చున్నారు.తక్కువ శ్రమతో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు.ప్రస్తుత మార్కెట్లో శ్రీ రామ సీడ్స్ కంపెనీ రకం మిరపకాయలకు మంచి ధర పలుకుతున్నట్లు శ్రీరామ సీడ్స్ కంపెనీ రిజనల్ మేనేజర్ మాధవరెడ్డి తెలిపారు.ఈ రైతు క్షేత్ర ప్రదర్శనలో సుమారుగా 500 మంది రైతులు పాల్గొన్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేల్స్ ఆఫీసర్ అంబటి సాయికుమార్,గేస్ట్ రిప్రెజెంటేటర్స్ దండుగుల నవీన్,ఆవుల యశ్వంత్,డిస్ట్రిబ్యూటర్ బదావత్ చిన్న విర్య (వీరన్న),స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికులతో వెట్టి చాకిరి చేపిస్తున్న ప్రభుత్వం

## కోడిగుడ్డు ధర మార్కెట్ లో రూ 8 ..పాఠశాల మెనూ ధర రూ 5 లా?

## మెనూ చార్జి లు ఎగనామం పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.

## ఈనెల 20 న ఎంఈఓ ఎదుట ధర్నా

## ఈనెల 27 జనవరి న జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా ను జయప్రదం చెయ్యండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వంట చేసి పెడుతున్న మహిళా వంట కార్మికులకు రోజుకు వంద రూపాయలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆరోపించారు. ఆదివారం పాల్వంచ లో సిఆర్ భవన్ లో జరిగిన జిల్లా స్థాయి సదస్సు సత్తెన్నపల్లి విజయ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు లో పాల్గొన్న నరాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం గొప్పలు చెప్తూ విద్యార్థులకు బలమైన పౌష్టికఆహారం అందిస్తున్నాం అన్న మాటలకు చేతలకు నక్కకు నాగ లోకానికి తేడా లా ఉందని, బహిరంగ మార్కెట్ లో నిత్యావసర ధరలు, కూరగాయలు, కోడి గుడ్లు ధరలు ఆకాశాన్ని అంటుచున్నవి ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జి రూ 6లు, ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం మాత్రం పౌష్టిక ఆహారం అందిస్తున్నాం అనే మాటలు నేతి బిరకాయ లో నెయ్యి లా ప్రభుత్వం మాటలు ఉన్నాయన్నారు.కోడిగుడ్డు ధర మార్కెట్ లో రూ 8 ఉంటే ప్రభుత్వం రూ 5 లు ఇస్తున్నారని వారానికి 3 గుడ్లు కు పెరిగిన ధర ఎవరు బరిస్తారని ప్రశ్నించారు. గుడ్లు పెట్టిన లాస్ వలన వంటకార్మికులకు నెలకు రూ 1500 నష్ట పోతున్నారన్నారు. ఎన్నికల ముందు వేతనం హామీ రూ 10 వేలు ఇస్తామన్న హామీ అమలు చెయ్యాలని, పెండింగ్ లో ఉన్న మెనూ బిల్స్, జీతాలు, చెల్లించాలని, ప్రభుత్వమే గుడ్లు, నిత్యావసర వస్తువులు, పంపిణీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 న ఎంఈఓ ఎదుట ధర్నా, అదేవిధంగా 27 న జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా ను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వంట కార్మికులు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ సదస్సు లో ఏఐటీయూసీ జిల్లా నాయకులు వీ సం శెట్టి పూర్ణ చంద్రరావు, అన్నారపు వెంకటేశ్వర్ల,నిమ్మల రాంబాబు వెంకట్రామయ్య, ప్రభావతి, పద్మ, రమ, శ్రావణి, వెంకటమ్మ, శ్రీ లక్ష్మీ, శాంత, మంగమ్మ, బుజ్జమ్మ, షాజాబెగ్, తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి వేంకటేశ్వర్లుకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు

## వారి కుటుంబ సభ్యులు ఓదార్చి ధైర్యం చెప్పిన నాయకులు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** బిఆర్ఎస్ పార్టీ నాయకులు వేములపల్లి వెంకటేశ్వర్లు చిత్రపటానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేములపల్లి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం మండల పరిధిలోని తుంగారం గ్రామంలో వారి కుటుంబ సభ్యులు దశదిన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొడకండ్ల వెంకటరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వర్లు (బాబు), మండల ప్రధాన కార్యదర్శి సంగొండి రాఘవులు, సొసైటీ డైరెక్టర్ తుంగారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఉన్నం నాగరాజు, రైతు సమన్వయ సమితి మాజీ మండల కార్యదర్శి నరుకుల్ల వాసు, చంద్రుగొండ గ్రామ శాఖ అధ్యక్షులు సూర వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షుడు గుగులోత్ ప్రవీణ్ ప్రకాష్, బెండాలపాడు మాజీ సర్పంచ్ పూసం వెంకటేశ్వర్లు, తిప్పనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కల్లెం వెంకటేశ్వర్లు, నాయకులు వంకాలపాటి బాబురావు, ఆంగోతు లక్ష్మణ్, బండి రామకృష్ణ, కాక లక్ష్మయ్య, మల్లెం వెంకటేశ్వర్లు, హుస్సేన్, బానోత్ రాజ్ కుమార్, హరిసింగ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ అధ్యక్షుడిగా ఇనుముల పిచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక





## ఆటో డ్రైవర్ లందరికీ రూ 12 వేలు ఆర్థిక సాయం తక్షణమే ఇవ్వాలి

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** చంద్రుగొండ టు జూలూరుపాడు ఆటో అడ్డ యూనియన్ అధ్యక్షుడిగా ఇనుముల పిచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఆటో యూనియన్ నాయకులు, ఓనర్ కం డ్రైవర్లు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇనుముల పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా షేక్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యక్షుడిగా పోశం హనుమంతరావు, క్యాషియర్ గా కాకటి జగన్నాథం, గౌరవ అధ్యక్షుడిగా రెడ్డిపోగు రవి, ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు మాట్లాడుతూ.. మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పెట్టడం ద్వారా ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఆటో కార్మికులకు ఇస్తానన్న రూ 12 వేలు తక్షణమే అమలు చేయాలన్నారు. అలాగే అర్హులైన ఆటో కార్మికులు అందరికీ ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కాలనీలు, పోలీస్ ఈ చలానాల నుంచి ఆటోలను మినహాయించాలి, ఆటోలన్నీటికి రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్, ఆర్టీవో ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ఖర్చులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓణీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన: మాలోత్ రాందాస్ నాయక్...



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా పట్టణ వాసి శ్రీమతి /శ్రీ. దాసరాజు కుటుంబ రావు -మాలతిరాణి దంప తుల మనుమరాలు. శ్రీ మతి/శ్రీ. దాసరాజు నాగ కృష్ణ శ్రీనివాసరావు - అపురూప దంపతుల కుమార్తెలు సాయిశ్రీహిత, సమన్విత ల ఓణీల అలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి శ్రీమతి పువ్వాళ్ళ ఇందుమతి దుర్గాప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ జడ్పీటీసీ బొర్రా ఉమ, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పోదిల హరినాథ్, యడ్లపల్లి వీరయ్య చౌదరి, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, కట్ల సంతోష్, ధర్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, పోల శ్రీనివాసరావు, బండారు తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించిన కమిషనర్



సూర్య ప్రతినిధి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభి షేక్ అగస్త్య ఆదివారం రోట రీ నగర్‌లోని వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని అసిస్టెంట్ కమి షనర్ షఫీ ఉల్లా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలిం చారు వీధి వ్యాపా రుల ప్రాంగణాన్ని ఉపయో గించ టానికి సూచనలు ఇవ్వడం జరిగినది రోటరీ నగర్ పరిసరాల్లో రోడ్డుమీద అమ్ముతున్నటువంటి కూరగాయలు పండ్ల వ్యాపారులని రోడ్డు మీద అమ్మకుండా మరల మార్కెట్ ఓపెన్ చేసి అందులో అమ్మేలా చూడాలని అధికారులని ఆదేశించడం జరిగినది. మార్కెట్ ని శుభ్రం చేయించడం జరిగినది

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 19 : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా ఆదివారం 80 మందికి పైగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు అంతకు ముందు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం ధాన్యమును తూర్పురా పట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ, 20 లక్షల అంచనా తో అందించిన ఆధునిక యంత్రాలను దయానంద్ తో పాటుగా ఏఎంసి మహిళ చైర్మన్ భాగం నీరజ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోధాములను సందర్శించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి చంద్రరావు పాపబత్తిని నగేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు లక్కినేని కృష్ణ భాగం ప్రభాకర్ చౌదరి ధారా రంగ తోట సుబ్బారావు పెద్దబోయిన శ్రీను కీసర మధుసూదన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే భౌతిక దాడులు

## -అరవింద్ కేజ్రీ వాల్ పై రాళ్ల దాడి దుర్మార్గం



వైరాసూర్యమేజర్ న్యూస్:: ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు.ఆమ్ ఆద్మీ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణ, ఎన్నికల ప్రచారంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రభంజనం చూసి ఓర్వలేక బీజేపీ , దాని అనుబంధ సంస్థలు, మతోన్మాద శక్తులు భౌతిక దాడులకు సైతం పూనుకోవటం అత్యంత దుర్మార్గ పూరిత వైఖరి అని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ గుత్తా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న ఆకస్మాత్తుగా తన మానిఫెస్టో లో ఢిల్లీ ప్రజలకు మాత్రమే ఉచిత విద్యుత్, సమాజంలో కొన్ని వర్గాలకి బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర అనేక తాయిలాలను ఎందుకు ప్రకటించాల్సి వచ్చిందని ఆరోపించారు. ఢిల్లీ ప్రజలు ఎప్పుడు అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా పాలన నిర్వహించిన ఆమ్ ఆద్మీ పార్టీ నే బలపరచటానికే సిద్ధం అయ్యారని, అందుకే బీజేపీ, దాని అనుబంధ సంస్థల కార్యకర్తలు కావాలనే రాళ్ళ దాడికి పూనుకున్నారని ఆరోపించారు. ఉదయిస్తున్న సూర్యున్ని ఆపటం ఎంత కష్టమో, ఢిల్లీ లో ఆమ్ ఆద్మీ పార్టీ గెలుపును ఆపటం అంతే కష్టమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైరా లో ఆదివారం జరిగిన ఆప్ కార్యకర్తల సమావేశం లో ఆ పార్టీ మీడియా ఇంచార్జి సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లు రోడ్ రూల్స్ కచ్చితంగా పాటించాలి

## -రోడ్డు భద్రతపై డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. విజయశాంతి డ్రైవర్లకు సూచించారు. 2025 జాతీయ భద్రత మాసోత్సవాలలో భాగంగా పెనుబల్లి మండలం కల్లూరు చెక్పోస్ట్ ముత్తగూడెం వద్ద డ్రైవర్ సోదరులకు రోడ్డు నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా భారీ వాహనాల డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించి రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేయించారు. వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్సుతో పాటు వాహనాల సరైన ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, తదితర పత్రాలను వాహనాల్లో కలిగి ఉండాలని తెలిపారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనా లు నడపడం చేయకూడదని సూచించారు. మూల మలుపులు, ఓవర్టేక్ సమయాలలో వాహనాలను నడిపేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండా లని డ్రైవర్ సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ బి. విజయశాంతి, కానిస్టేబుల్ వి. నిచ్చల, సీతారాములు, సాహిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఈ - మాల్ లక్కీడ్రా






మధిర, సూర్య మేజర్ న్యూస్: దసరా, దీపావళి పండుగల సందర్భంగా తమ కస్టమర్ల కోసం మధిర పట్టణంలోని శ్రీ సాయి ఈ – మాల్‌పండుగ ఆఫర్లతో పాటు లక్కీ డ్రా ప్రకటించించింది. ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో సాయి ఈ మాల్ లో స్థానిక సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గోడ సుబ్బారావు చేతుల మీదుగా ఈ లక్కీ డ్రా లు ప్రకటించారు. ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు మొదట బహుమతి సాంసంగ్ 55 ఇంచెస్ కలర్ టీవీ, రెండో బహుమతి అక్కాయ్ 45 ఇంచెస్ కలర్ టీవీ మూడో బహుమతి వ్యాక్యూమ్ క్లీనర్ అందజేసారు. వీటితోపాటు ప్రోత్సాహ బహుమతులు కూడా అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ సాయి ఈ – మాల్ ప్రొప్రైటర్ ఊట్ల వేణుబాబు మాట్లాడుతూ.. పండుగ సమయాల్లో తమ కస్టమర్లకు ప్రత్యేక రాయితీ ఆఫర్లను అందించి వారిని సంతోషపరచాలనేదే తమ ఉద్దేశమని తెలిపారు. తమ షోరూంలో అన్ని వర్గాలకూ అన్ని రకాల హోం అప్లై ఎలక్ట్రానిక్స్ పరికరాలు రిఫ్రిజిరేటర్లు టీవీలు ఫ్రిజ్లు ఏసీలు అన్ని రకాల కిచెన్ సామాగ్రులు ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా విచ్చేసిన స్థానిక పాత్రికేయులను శ్రీ సాయి ఈ మాల్ తరపున ప్రోప్రైటర్ వేణుబాబు శారద సత్కరించి గిఫ్ట్ అందించారు.

## ప్రభుత్వం వేమన జయంతిని నిర్వహించాలి

**-జీవన సార తత్వాన్ని సమాజానికి బోధించిన కవి వేమన.**

**-సత్తుపల్లిలో వేమన జయంతి వేడుకలు.**



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: తన పద్యాలతో తెలుగు భాష వ్యాప్తికి , సమాజ పురోగతికి తోడ్పడిన ప్రజాకవి, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకలు(జనవరి 19)ఆదివారం సత్తుపల్లి లో జరిగాయి. వేమన జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో పుష్ప మాలాలంకరణ చేసి నివాళి ఘటించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వేమన శతక పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినారు. సృజన నిర్వాహకులు మధుసూదన రాజు, రామకృష్ణ మాట్లాడుతూ వేమన పద్యం తెలియని వారు సమాజంలో లేరంటే అతిశయోక్తి కాదన్నారు. వేమన పద్యాలు జీవిత సత్యాలు,సువర్ణాక్షరాలుగానే కాక అనేక జీవిత సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతున్నాయన్నారు.పద్యాలను నేర్చుకోవడం వలన నైతిక, మానవీయ విలువలు,జ్ఞాపక శక్తి పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థి దశనుండి వేమన పద్యాలు చదవడం, రాయడం నేర్చుకోవాలని కోవాలని సూచించారు. ఈ దిశగా కృషి చేస్తున్న విశ్వశాంతి పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినంది ంచారు. ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే వేమన జయంతిని నిర్వహించాలని సమావేశంలో ప్రభుత్వానికి సూచించారు. పద్య పఠన విజేతలకు బహుమతులు అందచేసారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు శైలజ,మణి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చేసి తీరాల్సిందే..

-సుప్రీంకోర్టు తీర్పు అందరికీ శిరోధార్యం, -విద్యా, ఉద్యోగాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి.

-ఎస్‌సి వర్గీకరణకు మేధావుల సంఘీభావ సదస్సులో వక్తలు.

-పలు ప్రజా సంఘాలు, బిసి సంఘాలు, రాజకీయ పార్టీల సంఘీభావం.







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఎస్‌సి వర్గీకరణ వెంటనే చేసి తీరాల్సిందేనని పలువురు వక్తలు గళమెత్తారు. ఇది మాల, మాదిగల మధ్య గొడవ కాదని, రెండు కులాల సమస్యగా చూడొద్దని హితవు పలికారు. జాషువా సాహిత్య వేదిక, స్వర్ణ సామాజిక అధ్యయన వేదిక, బిసి సంఘాల జెఏసి, తెలంగాణ పీపుల్స్ జెఏసి ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణ-మేధావుల సంఘీభావ సదస్సు ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం జరిగింది. జాషువా సాహిత్య వేదిక అధ్యక్షులు మువ్వా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో పలువురు కుల, ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు పాల్గొని ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ప్రముఖ రాజకీయ, సామాజిక, ఆర్థిక విశ్లేషకులు ఐవి రమణారావు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ మాల, మాదిగల పంచాయతీ కాదన్నారు. కొంతమంది అలా వ్యవహరిస్తూ చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు దక్కాలనేది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారన్నారు. అందుకే సమాజంలో అట్టడుగున ఉన్న మాదిగలకు రిజర్వేషన్ ఫలాలు దక్కేందుకు అందరూ సమైక్యంగా ఉండాలన్నారు. అదే సందర్భంలో మాల, మాదిగలు రెండూ అణగారిన వర్గాలనేది గమనించాలన్నారు. సదస్సులు, సమావేశాలకు పరిమితం కాకుండా ఒక కార్యాచరణ ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అభినందనీయమని, అందరూ అండగా ఉండాల్సిన అవసరముందని పేర్కొన్నారు. సమగ్ర సర్వేద్వారా 91 శాతంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు, మైనార్టీలు ఉన్నట్లు తెలుస్తోందని, వీరంతా ఐక్యంగా రాజ్యాధికారం కోసం పోరాడాలని సూచించారు. ఈ మేరకు ఎస్‌సి వర్గీకరణ పోరాటానికి సంఘీభావం తెలిపారు. టిపిటియు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గురు ప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం మాదిగలంతా వివిధ రూపాలలో పోరాటాలు నిర్వహిస్తున్న ఫలితంగా గత ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణ అమలు చేయాలని అంతిమ తీర్పు ఇవ్వడం మాదిగ ఉద్యమానికి దక్కిన గౌరవం అని తెలిపారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి విద్యా ఉద్యోగ అవకాశాలలో వర్గీకరణ ఫలాలు మాదిగలకు అందేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. సదస్సులో కాంగ్రెస్ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, చోటే బాబా, కోట రాంబాబు, బిఆర్ఎస్ నుండి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధు, టిడిపి నుండి కూరపాటి వెంకటేశ్వర్లు, సిపిఐ నుండి శింగు నర్సింహారావు, సిపిఎం నుండి ఎం.సుబ్బారావు, మాస్‌లైన్ నుండి ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి ఆవునూరి మధు, ఆప్ నుండి ఎస్.తిర్మల్, పిఆర్‌టియు నుండి మనోహర్‌రాజు, యుటిఎఫ్ నుండి జివి నాగమల్లేశ్వరరావు, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నుండి కొత్తపల్లి గురు ప్రసాద్, జూనియర్ లెక్చరర్స్ నుండి నయిం పాషా, బార్ అసోసియేషన్ నుండి శ్రీనివాసరావు, ప్రముఖ సిఏ మందా కృష్ణ తదితరులు ప్రసంగించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జాషువా సాహిత్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ లాయర్ మేకల సుగుణారావు, దేవిరెడ్డి విజయ్, జాషువా సాహిత్య వేదిక సభ్యులు కోండ్రు బ్రహ్మం, నామా పురుషోత్తం, కన్నెగంటి వెంకటయ్య, ఐనాల సైదులు, గద్దపాటి శ్రీనివాస్ , ఎం ఈ ఎఫ్ నాయకులు మందా దేవేంద్ర ప్రసాద్, తేలపుట్ల జమలయ్య, గుండపాక నరసయ్య, కొమ్ము ప్రసాద్, చెరుకుపల్లి వెంకయ్య, మడిపల్లి బాబు, తేళూరి యాదగిరి, బీవీ రాఘవులు, కారుమంచి దయాకర్, మురళి, వెల్లంకి జైపాల్, వెల్లంకి వెంకటేశ్వర స్వామి, జయరాజు, పుల్లారావు, గొల్లమండల నరసయ్య, జిల్లేపల్లి మోహన్ రావు, వెల్లంకి బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఖమ్మం (సూర్య బ్యూరో): శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలానికి చెందిన 84మంది లబ్ధిదారులకు రూ. 30లక్షల 78వేలు విలువ చేసే చెక్కులను అందించారు. క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ నగేష్ గౌడ్, రామసహాయం అరవింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాంరెడ్డి, విక్రమ్ రెడ్డి, ఇస్లావత్ రవి, ఉప్పునూతల నాగేశ్వరరావు, చీమ్లా, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు.. స్పెషల్ ఆఫీసర్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి 19)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా,రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపికకు ఈనెల 21వ తేది నుండి మూడు రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా సహకార అధికారి జీ.గంగాధర్ తెలిపారు.ఆదివారం గ్రామసభల నిర్వాహణపై ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మండలంలోని 41 గ్రామపంచాయతీలలో 21,22,23 తేదిలలో తప్పని సరిగా గ్రామసభలు నిర్వహించి దరఖాస్తుదారుల జాబితాను ప్రకటించాలన్నారు. లబ్ధిదారులను ఎంపికను గ్రామసభలో ప్రకటించాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్,తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎస్సై ఎన్.రాజారాం, ఏవో బీ.అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ విజయం.. శుభాకాంక్షలు పోలీస్

-క్రీడాకారులు క్రీడలతో ఒత్తిడిని జయించవచ్చు - ఎస్సై ఎన్.రాజారాం





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి19)మండల కేంద్ర జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రెస్‌క్లబ్, పోలీస్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో ప్రెస్ క్లబ్ జట్టు విజయం సాధించింది. ప్రెస్ క్లబ్ తరపున ఆడిన సభ్యులకు శుభాకాంక్షలు..అంబేద్కర్‌యూత్ ఆధ్వర్యంలో కారేపల్లి,కామేపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈసందర్భంగా అంబేద్కర్ యూత్ ప్రెస్, పోలీస్ జట్లకు క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించింది. ఇరు జట్లులో ఉత్సహంగా ఆటలో పాల్గొని తమ జట్టు విజయం కోసం శ్రమటోడ్చారు. అంతకు ముందు ప్రెస్ టీం కెప్టెన్ పాలిక శ్రీను, పోలీస్ టీం కెప్టెన్ ఎస్సై ఎన్.రాజారాంలు టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వృత్తి పరంగా రెండు విభాగాలు ఎంతో వత్తిడితో కూడుకున్నవన్నారు. క్రీడలతో ఎంతటి ఒత్తిడిన్నైనా జయించవచ్చన్నారు. యువత తమ దృష్టి చేడు వ్యసనాల నుండి దృష్టి మరలించి తమ కేరియర్‌పై దృష్టి పెట్టాలన్నారు. జీవితంలో ఒత్తిడిని జయిస్తే విజయం దరి చేరుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్‌కిషోర్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యూత్ నాయకులు ఆదెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోతులూరి వీర బ్రహ్మం స్వామి ఆలయ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి19)సింగరేణి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యేకు మాలోత్ రాందాస్ నాయక్‌ను అలయ కమిటీ ఆహ్వానించింది. ఆదివారం వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఇంటికి వెళ్ళి ఆయనకు ప్రారంభోత్సవ ఆహ్వానాన్ని అందజేశారు.మార్చి 2న పోతూలురి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీగోవిందమాంబ సమేత బ్రహ్మం గారి విగ్రహాలతో పాటు ధ్వజ స్తంభప్రతిష్టను నిర్వహించనున్నారు. ఆహ్వాన పత్రం అందించిన వారిలో ఆలయ కమిటీ అధ్యక్షకార్యదర్శులు తుమ్మోజు రాంమ్మూర్తి, వేములూరి కోటాచారి, పోలోజ రామాగారిస కల్లూరి నాగాచారి, గుండోజు బ్రహ్మాచారి,సంగు నాగేశ్వరరావు,మోజేపల్లి వాసుదేవచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు....

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క, -ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి**

**-పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన**

**-గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది**

**-ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి**







ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :-

ప్రభుత్వ పథకాల అమలుకు జరుగుతున్న లబ్ధిదారుల ఎంపికపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిప్యూటీ సిఎం, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖా మంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.కార్యక్రమంలో భాగంగా తొలుత నరసింహపురం గ్రామంలో 7 లక్షల రూపాయలు, బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో 12 లక్షలు రూపాయలు,తక్కెళ్లపాడు గ్రామంలో 13.50 లక్షలు రూపాయలు, సఖునవీడు గ్రామంలో 9.20 లక్షలు రూపాయలు,బనిగండ్లపాడు గ్రామంలో 19.25 లక్షలు రూపాయల వ్యయంతో ఎన్ఆర్ఈజీఎస్ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. బనిగండ్లపాడులో 48 లక్షలు రూపాయల వ్యయంతో నిర్మించిన సొసైటీ గోడౌన్స్ ను,1.56 కోట్ల వ్యయంతో నిర్మించిన హాస్పటల్ భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ ఈనెల 26 నుంచి రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందన్నారు.వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వబోతున్నామని,రాష్ట్రంలోని భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు ఇస్తామని,రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గ్రామసభల్లో నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఎంపిక చేస్తారన్నారు. లబ్ధిదారుల జాబితా ఎక్కడో తయారు కాదు. ఇందులో అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని గ్రామ సభలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటామని. గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేయటం జరుగుతుందన్నారు.మండల కేంద్రం ఎర్రుపాలెంలో త్వరలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని. మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని,టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతుం దన్నారు.ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో అర్బన్ పార్క్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టామన్నారు. త్వరలోనే ఇనీధ్రమ్మ, పేట చెరువులను ఆహ్లాదకరమైన పర్యాటక ప్రాం తాలుగా అభివృద్ధి చేస్తాము. ఈ ప్రాంతాల విశిష్టతను అంతర్జాలంలో పొందుపరిచి వీకెండ్ లో అత్యధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. బనిగండ్లపాడు గ్రామాన్ని సెంటర్ పాయింట్ గా అభివృద్ధి చేస్తామని, గ్రామంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను పునర్నిర్మాణం చేసి పూర్వ వైభవం తీసుకువ స్తామని, గ్రామ వాస్తవ్యులుమాజీ మంత్రివర్యులు స్వర్గీయ శీలం సిద్ధారెడ్డి బనిగండ్లపాడుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూనియర్ కాలేజీ తీసుకువచ్చి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెచ్చారన్నారు.కట్టలేరు పై బ్రిడ్జి నిర్మాణం, మధిర రోడ్డు లింకు ఎర్రుపాలెం నుంచి రోడ్డు విస్తరణ చేసి బనిగండ్లపాడును సెంటర్ పాయింట్ గ్రామంగా మండలంలో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలను తయారుచేసుకొని ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, తహసీల్దార్ ఉషా శారద, డిసిసిబి డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి, నాయకుల పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, నరసింహారావు, కృష్ణారావు, గోవర్ధన్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, మీడియా ఇన్చార్జి లక్ష్మణ్ రావు, పూర్ణచంద్రారెడ్డి, షేక్ ఇస్మాయిల్,యన్నం పిచ్చిరెడ్డి,పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,మాజీ సర్పంచులు జంగా పుల్లారెడ్డి, మొగిలి అప్పారావు, యరమల. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శీలం జయలక్ష్మి, శీలం ఉమామహేశ్వరి,శేషురెడ్డి, పెద్ద మళ్ళ.మోహన్ రావు, వివిధ గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలాంగా ప్రారంభమైన పోలీసు క్రీడా పోటీలు

**-క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి :పోలీస్ కమిషనర్**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజ ంప్, లాంగ్జింప్, వాలీ బాల్, టగ్ ఆఫ్ వార్, 4x400 రిలే, 4x100 రిలే విభాగాల్లో పోటీలు నిర్వహించారు.తొలిరోజు వాలీబాల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరకవ్యాయమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యాన్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజిగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పి హెచ్ సి ఆస్పత్రి నిర్మాణం పేరుతో, వివాదం చేస్తే చూస్తూ ఊరుకోం

## -దొడ్డ డానియల్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**

పట్టణంలోని రెండో వార్డులో పి హెచ్ సి ఆసుపత్రి నిర్మాణం పేరుతో వివాదాలు సృష్టిస్తే ఊరుకోమని ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ హెచ్చరించారు. ఇటీవల ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను ప్రారంభించేందుకు భవన నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ స్థల పరిశీలన చేశారు. స్థానిక హనుమాన్ గుడి వెనకాల ఖాళీ స్థలంలో హాస్పిటల్ నిర్మించాలని కొందరు స్థానిక ప్రజలు వ్యక్తం చేయగా, అట్టి హనుమాన్ గుడి స్థలంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించవద్దని మరి కొందరు కొందరు భక్తులు వ్యతిరేకించడంతో, రెండో వార్డులో అనువైన స్థలం కోసం పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించడం జరిగినదని తెలిపారు.హనుమాన్ గుడి వెనక ఖాళీ స్థలంలో ఆసుపత్రి నిర్మించాలని ఎంత మంది కోరుకుంటున్నారో, హనుమాన్ గుడి వెనక ఖాళీ స్థలంలో ఆసుపత్రి నిర్మించవద్దని ఎంత మంది వ్యతిరేకిస్తున్నారో వారందరూ కలిసి లిఖితపూర్వకంగా సంతకాల సేకరణతో తనకు అందించాలని ఇరువర్గల వారిని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగినదని తెలిపారు.రెండో వార్డులో ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆసుపత్రి నిర్మించుట కోసం స్థల వివాదంలో ఉన్న కారణంతో, సమస్య పరిష్కారం తర్వాత ఆసుపత్రి నిర్మించే సమస్యను పరిశీలిద్దామని ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య సంబంధిత అధికారులు తెలిపినట్లు చెప్పారు. అంతేకానీ ఈ నెల 24 హెల్త్ ప్రైమరీ కేర్ సెంటర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే



శంకుస్థాపన జరుగుతుందని తప్పుడు కథనాలు సృష్టించి బస్తీ వాసులను అయోమయంలోకి గురి చేయవద్దని దొడ్డ డానియల్ కోరారు. ఆస్పత్రి శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్నారని, స్థానిక రెండవ వార్డ్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా, తప్పుడు పేపర్ ప్రకటనలు ఇవ్వడం మంచి పద్ధతి కాదని రెండవ వార్డ్ కాంగ్రెస్ పార్టీ కమిటీ తరపున తెలియజేస్తున్నామన్నామని ఆయన అన్నారు.రెండో వార్డు లో ఎటువంటి అభివృద్ధి జరిగినా, జరగబోయేదైనా, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే చేస్తుందని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో, రెండో వార్డు అభివృద్ధి చేసుకొని తీరుతామని తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు ఎస్కే సలీం, మాజీ వాడి కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి యాకూబ్, సాతర్ల యాదగిరి, చనుమల రామకృష్ణ, మలిపెద్ది కమలాకర్, రత్తారపు మలస్వేశ్వరి, మేకల శ్యామ్ బోశాల దుర్గారావు మాదిగ, ఎస్.కె చాంద్ పాషా, పదముత్తం సంతోష్ (చంటి) నీలం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న హైదరాబాదులో లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పిలుపు.

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**

ఈనెల 21వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శత వర్ధంతి ముగింపు సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలు కోరారు. ఆదివారం ఇల్లందు మండలంలోని కొమరారం గ్రామపంచాయతీ సెంటర్లో లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ పోస్టర్ ను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేతలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ ఇల్లందు డివిజన్ నాయకులు మాజీ ఎంపీటీసీ అజ్మీర బిచ్చ మాట్లాడుతూ మార్క్సిస్టు మహోపాధ్యాయుడు లెనిన్ శత వర్ధంతి సందర్భంగా ప్రపంచ విప్ల ఉద్యమ చరిత్రలను లెనిన్ రచనలు అధ్యయనం చేయాలని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను దేశంలో వస్తున్న పాసిజం ప్రమాదాన్ని అధ్యయనం చేసి ప్రజలను విప్లవ ఉద్యమానికి సన్నద్ధులు చేయాలని కోరారు.జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని, ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అధ్యయనం చేయాలని సభలు,సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందని వారు తెలిపారు. హైదరాబాదలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనవరి 21న జరిగే సభలో ఈ సభలో ప్రారంభోపన్యాసం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్యచేస్తారని, "ప్రస్తుత పరిస్థితులలో లెనినిజం ప్రాధాన్యత" అంశంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె రమ



అధ్యక్షత వహిస్తారనీ, "రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధి"అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షత వహిస్తారనీ, "పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశే సామ్రాజ్యవాదం" అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎస్ఎల్ పద్మ అధ్యక్షత వహిస్తారని, అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టం అంశంపై జి భార్గవ సోషలిస్టు ఇనిషియేటివ్ కేంద్ర నాయకులు జి భార్గవ్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ అధ్యక్షత వహిస్తారని, రష్యన్ విప్లవద్యమంలో సాహిత్యంఅంశంపై ప్రముఖ రచయిత సతీష్ చందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. ఈ సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో పార్టీ, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు, రైతు సంఘం, కూలి సంఘం మండల కొమరారం గ్రామ నాయకులు వాంకుడోత్ శంకర్.కోరం ముత్తక్క,యమున. తన కంసత్యం .ఎలుగు శాంతారావు, బాదాత్ రమేష్. మోడం తిరుపతి .కాంపాటి మహేష్. కాంపాటి సందీప్ భా బానోతు బాలు. ఇస్లావత్ కోటేష్ కుంజ సమ్మన్న భూక్య ఇరు , భదావత్ మంజ, భూక్య పాషా, మూడు రాములు, కాంపాటి వెంకటరత్నం. అలవాల కోటేష్. గూగుల్లోత్ ఈరు. భూక్యా రాంప్రసాద్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



## -జి.ఎం. వి.కృష్ణయ్య

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** -76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఇల్లందు ఏరియా జి.ఎం. వి.కృష్ణయ్య అధికారులకు సూచించారు. జి.ఎం చాంబర్ నందు ఈరోజు నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక రన్స్ , గోల్డ్ స్టేడియం, 24 ఏరియా లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యకలాపాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, డీజీఎం (ఇఅండ్ యం) నాగరాజు నాయక్, ప్రాజెక్ట్ అధికారి కృష్ణమోహన్, డీజీఎం (పర్సనల్)జి.వి.మోహన్ రావు, ఏరియా సివిల్ అధికారి వెంకటేశం, మరియు ఇతర అధికారులు ధనుంజయ రెడ్డి, దిలీప్ కుమార్, అంజి రెడ్డి, కే.రామదాసు, మధు బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బొల్లోజు అయోధ్య

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-**



మండలంలోని పలు కుటుంబాలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య ఆదివారం పరామర్శించారు.దీనిలో భాగంగా మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు తిప్పారెడ్డి వీరారెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మొండికుంట మల్లెలమడుగు గ్రామాల నిర్మాణానికి భూ పోరాటాలకు ఆనాడు జరిగిన కేసులు జైలు జీవితాలు అవన్నీ గుర్తు చేసుకున్నారు. అనంతరం మల్లెలమడుగు గ్రామంలో ఇటీవల గుండె పోటు తొ మరణించిన ఆదివాసి గిరిజన నాయకుడు ప్రముఖ జర్నలిస్ట్ కుంజా శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ప్రమర్శించారు. ఇటీవల మరణించిన పశువుల వెంకయ్య దశదిన కర్మలను పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సైరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మీకుమారి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, నెల్లిపాక సొసైటీ డైరెక్టర్ కోడి పెద్ద వెంకన్న, సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కొల్లు లింగారెడ్డి, కొల్లు ఆశ, కమటం వీరన్న, తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పశువుల ప్రభాకర్, వెంకటేష్, లక్ష్మణ్, ఉకే వెంకటేశ్వర్లు తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా టీఎన్జీవోస్ యూనియన్ ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శి లకు ఘన సన్మానం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 20 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గుంటుపల్లి శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కమిటీ కి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ లను ఖమ్మం జిల్లా కమిటీ తరుపున వైస్ ప్రెసిడెంట్ ఎర్రా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఏలూరి కోణార్, జాయింట్ సెక్రటరీ రాధికారెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులంతా కలిసి పుష్పగుచ్ఛములు అందించి.శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగినది.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో పరకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ అన్నారు. అనంతరం మండలం పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేయించిన సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు. కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్ తూము కోటేశ్వరరావు బందెల నాగార్జున పందిళ్ళపల్లి మాజీ ఎంపిటిసి ఒర్సు వీరభద్రం గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, గ్రామ నాయకులు ఇనుకుల నాగసూరారెడ్డి అలవాల జనార్ధన్ వత్సవాయి మంగారావు మండే కృష్ణయ్య ఇనుకుళ్ళ బ్రహ్మారెడ్డి మండే చంద్రయ్య రేఖ అచ్చయ్య లింగం రాధాకృష్ణ లింగం వెంకటేశ్వర్లు లింగం రంగారావు మండే రామలింగయ్య దేవరపల్లి సుధాకర్ రెడ్డి వాకా వీరారెడ్డి మందటి వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపాలి

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. తెలంగాణా రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి.ఈ రోజు మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి బంగ్లాలో తెలంగాణా రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ & క్యాలండర్ ను మంత్రి ఆవిష్కరణ చేసారు.గవ్వ రవీందర్ రెడ్డి ( అధ్యక్షులు) అధ్యక్షతన ఏర్పాటైన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఆరు గారెంటీలు పథకాలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లక్షలాది మంది నీడలేని పేదలకు ఐదు లక్షల రూపాయల స్కీమ్ తో పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది అని దానికి గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పూర్తిగా సహకరించాలని కోరారు,హౌసింగ్ సిబ్బందిని అందరినీ గత ప్రభుత్వం వివిధ శాఖల కు పంపించగా మేము తిరిగి మాతృ సంస్థకి తీసుకు రావడం జరిగినది అని అన్నారు.ఈ



2025 నూతన సంవత్సర ములో హౌసింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర &సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకట రామిరెడ్డి, సీనియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి వైస్ ప్రసిడెంట్ భాస్కర్ రెడ్డి,కుమార్,రమేష్,రఘు,లింగయ్య.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతగా అంబేద్కర్ యూత్ ..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి జనవరి19) సింగరేణి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం యూత్ ఆధ్వర్యంలో కారేపల్లిలో నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్ లో అంబేద్కర్ యూత్ జట్టు విజయం సాధించింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్లో కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్, కారేపల్లి -ఏ జట్లు తలపడగా.. తొలుత బ్యాటింగ్ చేసిన అంబేద్కర్ యూత్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 49 పరుగులు చేసింది. 50 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కారేపల్లి -ఏ జట్టు 8 వికెట్లు కోల్పోయింది. నాలుగు బంతుల్లో నాలుగు పరుగులు చేయాల్సి ఉండగా,నిర్ణీత సమయానికి బ్యాట్ మ్యాన్లు క్రీడా మైదానంలోకి రాకపోవడంతో ఎంపైర్లు కారేపల్లి ఏ జట్టును 46 పరుగుల వద్ద ఆల్ అవుట్గా ప్రకటించి,అంబేద్కర్ యూత్ జట్టు గెలిచినట్ల ప్రకటించారు.దీంతో టోర్నమెంట్ విజేతగా కారేపల్లి అంబేద్కర్ నగర్ యూత్ జట్టు,రన్నర్గా కారేపల్లి -ఏ జట్టు నిలిచింది.

# అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తాసిల్దార్ పీవీ రామకృష్ణ

## - గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తాయని తిరుమలాయపాలెం ఎమ్మార్వో పివి రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, చివరి లబ్దిదారుల వరకు వస్తాయని ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాల నలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలిస్తామని తెలియజేశారు ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్దిదారుల జాబితా కులగణన (సామాజిక) సర్వే ఆధారంగా తయారు చేసిందనీ, ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని తెలియజేశారు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరిస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈ నెల 26న ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుంచి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయాలు/ ఫీడ్ బ్యాక్లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎండీఓ కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రీతిలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన



లబ్దిదారుల తుది జాబితాను ప్రకటిస్తారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబితా, ఇంటి స్థలం లేని వారి జాబితాతో కలిపి రెండు జాబితాలను గ్రామ సభల్లో ప్రదర్శించాలనీ, అలాగే కొత్తగా గ్రామ సభల్లో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు వస్తాయని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరుకు దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా వస్తాయని తెలిపారు.

# కామేపల్లి మండలం మాల కమిటీ ఎన్నిక

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండల మాల కమిటీ గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రమైన కామేపల్లి కి చెందిన అంతోటి అచ్చయ్య ఎన్నికయ్యారు. మండల పరిధిలోని కొత్త లింగాల లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం యూనిటీ ఆఫ్ మాల మండల కమిటీ సమావేశం అంతోటి అచ్చయ్య, కాశీ మల్ల శాంతయ్య అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా ఉల్లోజి రమేష్, ఉపాధ్యక్షులుగా కన్నమాల వెంకన్న, దారా సుందర్ రావు, దార్ల కృష్ణంరాజు, ఉబ్బని నాగార్జున, ప్రధాన కార్యదర్శిగా దారా బెంజిమెన్, కోశాధికారిగా కల్లేపల్లి అన్వేష్, సహాయ కార్యదర్శులుగా మాలపోలు గోపికృష్ణ, బియ్యని వినయ్ కుమార్, తలారి శామ్యూల్, మంచాల వెంకన్న, కాశీ మల్ల కళ్యాణ చక్రవర్తి ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా గోరంట్ల రాములు, అల్లి రాజేష్, కొర్లపాటి బాలరాజు, గంపల నరేష్, బొందల వెంకట పాల్, గోరంట్ల రాంబాబు, కొప్పుల వీరయ్య, పుందూరి హరికృష్ణ, ముప్పాల రాము ఎన్నిక కావడం జరిగింది.సంఘ అభివృద్ధికి, లక్ష్య సాధనకు సైనికుల పనిచేస్తామని ఈ సందర్భంగా నూతన కమిటీ స్పష్టం చేసింది.

# గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చు...డి ఎల్ పి ఓ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కొరకు అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చునని డి ఎల్ పిఓ రాంబాబు తెలిపారు.ఈ నెల 26 న ప్రభుత్వం అందించే 4గు సంక్షేమ పథకాల పై మండల%శీ%లో పనిచేసే అధికారులతో సమావేశం నిర్వహించారు.ఆదివారం ఎంపీడీఓ రోజా రాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాంబాబు పాల్గొని అధికారులకు గ్రామ సభలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,లబ్ధి దారుల ఎంపిక తదితర అంశాలపై వివరించారు.సంక్షేమ పథకాల కొరకు అర్హత వున్నవారు హెల్ప్ డెస్క్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడునని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ రాము,ఎంపీఓ రాజేశ్వరి, ఏ ఓ బాలజీ, ఏ పి ఏం అమ్మజాను పాల్గొన్నారు.

# నాగిలిగొండ గ్రామానికి "కోయారే కోయి కోయి" సింగర్ రాక..!

## -స్వస్థత సభల్లో పాల్గొననున్న దాసరి క్రీస్తు దాసు అలియాస్ మీసాల గురప్ప

## -సభల్లో పాల్గొనాలని జిల్లా క్రైస్తవ సంఘాలకుపిలుపునిచ్చిన పాస్టర్ జనక జాన్

చింతకాని:-సూర్య మేజర్ న్యూస్ :-

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఏసుక్రీస్తు జై సిలువ మార్గం మినిస్ట్రీస్ వారు నిర్వహిస్తున్న సువార్త స్వస్థత సభలు జయప్రదం చేయాలని మినిస్ట్రీ వ్యవస్థాపకులు పాస్టర్ జనక జాన్ పిలుపునిచ్చారు.ఈనెల 20,21 తేదీల్లో మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామం బీసీ కాలనీలో ప్రతిరోజు సాయంత్రం 6:00 గంటలకు చింతకాని మండల పాస్టర్స్ ఫెలోషిప్ వారి సహకారంతో స్వస్థత సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సభలకు ముఖ్య వాక్యోపదేశకులుగా ఇటీవల సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న "కోయారే కోయి కోయి" సింగర్ దాసరి క్రీస్తు దాసు అలియాస్ మీసాల గురప్ప హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.జిల్లా నలుమూలల




నుంచి భారీగా నిర్వహిస్తున్న ఈ సభల్లో క్రైస్తవులు అధికంగా పాల్గొని ఈ సభలను జయప్రదం చేసి దైవాశీర్వాదములు పొందాలని ఆయన కోరారు.అనంతరం దూర ప్రాంతం నుండి వచ్చే వారికి భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రేషన్ కార్డు లేని వారు పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో అశోక్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** రేషన్ కార్డు లేని వారు కొత్తగా దరఖాస్తు ఫారం నింపి మీ కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల నెంబర్లను తప్పులు లేకుండా రాసి దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఇవ్వాలని మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులను పంచాయతీ కార్యాలయాల్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. అలాగే రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను జతచేయుట, లేదా వేరుచేయుటవి ఉన్నట్లయితే కొత్త ఫారం నింపి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డుల నెంబర్లను తప్పులు లేకుండా రాసి దరఖాస్తు నింపి ఇవ్వాలన్నారు. గతంలోనే రేషన్ కార్డు ఉండి ఎటువంటి చేర్పులు, మార్పులు, చేయాల్సిన అవసరం లేనట్లయితే మరలా దరఖాస్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ దరఖాస్తులను కచ్చితంగా ఈ నెల 20వ తేదీ లోపు గ్రామ పంచాయతీల్లో సమర్పించాలన్నారు. అలాగే ఇటీవల రేషన్ కార్డుల వెరిఫికేషన్ కోసం తమ ఇండ్లకు అధికారులు వచ్చి ఉంటే అలాంటివారు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు సకాలంలో దరఖాస్తులు ఇచ్చిన వారికే వెరిఫికేషన్ చేయుట జరుగుతుందన్నారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీసిన్స్ ట్రేడ్ యూనియన్ పోస్టర్ ఆవిష్కరించిన నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషన్స్, ట్రేడ్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆదివారం కొత్తగూడెంలోని ఉర్దూ ఘర్‌లో ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్రా మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షరీఫ్, నయీమ్ ఖురేషిమాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ వ్యవస్థపక రాష్ట్రా అధ్యక్షులు జడల అంజయ్య రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లను ఐక్యమత్యంగా చేస్తూ ఆత్మగౌరంతో జీవించాలని గత 40 ఏళ్లగా ఏళ్ల క్రితం ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ అండ్ వైర్మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ట్రేడ్ యూనియన్ ని రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చిన ఘనత అంజయ్య కి దక్కుతుందని, ప్రతి జిల్లా మండల స్థాయి అధ్యక్షులు జడలు అంజయ్య స్పూర్తితో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మండల అధ్యక్షులు ఈ బాలకృష్ణ, రామవరం అధ్యక్షులు మల్లేష్, కొత్తగూడెం మండల అధ్యక్షులు సమద్, సీనియర్ ఎలక్ట్రీషియన్ వి రామ్మూర్తి, మండల సహాయ కార్యదర్శి అనిల్ పాల్, కొత్తగూడెం మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, చుంచుపల్లి కోశాధికారి షేక్ అజ్గర్ అలీ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటలతో శరీర దృఢత్వం పెరుగుతుంది

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్:



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఆటలతో శరీర దృఢత్వం పెరుగుతుందని పని విధానాలలో పడి ఆటలకు పాటలకు దూరమైన పరిస్థితిల నుండి బయటపడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. కొత్తగూడెం రిపబ్లిక్ డే సందర్భంగా పురస్కరించుకొని కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం రామవరం సాధన గ్రౌండులో క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ శారీరక మానసిక పునరుత్తేజానికి వీలు కలిగిన మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ అందరూ క్రీడల వల్ల నూతన ఉత్తేజాన్ని చేకూర్చుకుంటారని, కోర్టు కుటుంబంలోని సభ్యులు అందరూ కలిసి విధంగా క్రీడలు ఆడుకోవడం వలన ఒకరికొకరు స్నేహం పెంపొందించ బడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కే శిరీష, వి. శివానాయక్,న్యాయవాదులు పలివెల సాంబశివరావు, పోసాని రాధాకృష్ణమూర్తి, అణుబ్రోలు రాంప్రసాదరావు,గాజుల రామమూర్తి, పాతూరి పాండురంగ విటల్, అరకాల రవికుమార్, వి.రామకృష్ణ, నాగరాజు, పప్పుల ప్రసాద్, దొడ్డ ప్రసాద్,మెండు రాజమల్లు, ఉప్పు అరుణ్, గడిపల్లి మహేశ్వరరావు, యు. సునీల్, కాసాని రమేష్, రమేష్, ఎం. డి.సాదిక్ పాషా, దొడ్డ సమంత్, సంకుబాపన అనుదీప్, వేముల మధుకర్, రావిలాల రామారావు, కార్తీక్, దేవదాస్, ఎస్. రామారావు,జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, లగడపాటి సురేష్, దీకొండ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన జ్యూడిషల్ డిపార్ట్మెంటు టీము విన్నర్స్, లాయర్స్ టీం రన్నర్స్, క్రీడాకారులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతుల ప్రధానం చేయబడుతుందని క్రీడా సాంస్కృతిక కార్యదర్శి దూదిపాల రవికుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు నియోజకవర్గం నుంచి 50వేలకు పైగా మెజారిటీ ఇచ్చిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితం అవుతానని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు.ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో నియోజకవర్గ నాయకుడు కోరం సురేందర్ నేతృత్వంలో సులానగర్ పంచాయతీ పరిధిలోని 50 కుటుంబాలు, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ పంచాయతీ పరిధిలోని 21 కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరారు. వారికి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సొసైటీ డైరెక్టర్ కుమ్మరి లావణ్య, దాస్యం కృష్ణమూర్తి, బానోత్ వెంకటేష్, బానోత్ సుక్కో, దాస్యం శ్రీలత, మాజీ వార్డు సభ్యులు బానోత్ వీరు, అజ్మీర జాను, లకావత్ లింబ్యా, కెన్యా, వీరభద్రం, లక్ష్మ, సక్రు, మాలోత్ మంగీలాల్, రామ్ కుమార్, దేవేందర్, ధరం సోత్ చత్రుతో పాటు పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవా నాయక్, నాయకులు రెడ్యానాయక్, శివ, శివలాల్, శ్యామ్ బాబు, నర్సయ్య, రవి, భద్రు, పోశాలు, ఇది గణేష్, ఉదయ్, ఉండేటి ప్రసాద్, బద్రు, నరసయ్య, రవి, సర్దార్, లకావత్ శివలాల్, హనుమంతు,మధు రెడ్డి,వీరభద్రం పాల్గొన్నారు.

## జనార్ధన్ రెడ్డి పరామర్శించిన తుల్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన గూడూరి జనార్దన్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తూ ఆక్సిడెంట్ జరిగిన ఆయనను ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కమటం నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముత్తినేని శ్రీనివాస్ , వేములపల్లి రమేష్ , పర్వత నరేష్ , కొప్పుల శ్రీనివాసరెడ్డి, కందిమల్ల రామ్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓణిల అలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మామిళ్ళవాయి గ్రామానికి చెందిన ఊకె జోగారావు ధనలక్ష్మికుమార్తె సంజన ఓణి అలంకరణ వేడుకలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** ఫిబ్రవరి 4,5 తేదీల్లో భద్రాచలంలో జరిగే పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని పిడిఎస్యు ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పిడియస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ లను సంవత్సరాల తరబడి విడుదల చేయకుండా విద్యార్థుల చదువులకు ఆటంకం కల్పిస్తుందని అదేవిధంగా నూతన గురుకులాలకు, పోస్టుమెట్రిక్ హాస్టల్స్ కు సొంత భవనాలు కల్పించాలని, పేద విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను కల్పించే కృషిని ప్రభుత్వాలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యూ గుండాల మండల నాయకులు పృథ్వి, అనిల్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు టేకులపల్లి లోజరిగే డ్రైవర్ల జిల్లా మహాసభను విజయవంతం చేయండి




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** నేడు టేకులపల్లి మండలంలో జరిగే డ్రైవర్ల మహాసభను విజయవంతం చేయాలని టిఆటో మోటార్ యూనియన్, టియుసిఐ (అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, టేకులపల్లి ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్ కోరారు. ఆదివారం కేఓసిలో బాడీ లారీల యార్డులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆటో, మోటార్, జీబు, క్యాబ్, టాటా మ్యాజిక్ డ్రైవర్ల కనీస వేతనాలు చట్టబద్ధహక్కుల కోసం ఈ ప్రథమ మహాసభ టేకులపల్లి సేవాలాల్ గుడి ఆవరణంలో జరుగుతుందని డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని, భవిష్యత్తు పోరాట కర్తవ్యాలని రూపొందించుకుంటు నేడు టేకులపల్లి లో జరుగు మహాసభకు కదలి రావాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో నాగభూషణం, అనిల్, శ్రీను, రాములు, నరేష్, వెంకటేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మెంటారింగ్ సభ్యునిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
నూతన విద్యావిధానం- 2020 అమలులో భాగంగా జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్సీటీఈ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ మిషన్ ఆన్ మెంటరింగ్ సభ్యునిగా ఖమ్మం జిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు ఎంపికయ్యారు. తిరుమలాయపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేసే జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి ని కేంద్ర విద్యాశాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు ( న్ సి టీ సి- న్ ఎం ఎం ) ఎన్ సీటీఈ, ఎన్ ఎంఎం కన్వీనర్ దినేశ్ చతుర్వేది నుంచి ఇటీవల ఆయన మెయిల్ అందుకున్నారు. ఈ మిషన్లో భాగంగా జీవ శాస్త్ర బోధన పద్ధతులు, బోధనలో డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై వివిధ రాష్ట్రాల్లోని ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ( న్ ఈ పి) 2020 పారా 15.11లో పాఠశాల ఉపాధ్యాయులకు స్వల్ప మరియు దీర్ఘకాలిక వృత్తిపరమైన మద్దతును అందించడానికి ఇష్టపడే అత్యుత్తమ నిపుణులతో కూడిన పెద్ద సమూహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా జ్ఞాన వ్యవస్థను అభివృద్ధి చేయడాన్ని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. న్ ఈ పి 2020 ద్వారా నిర్దేశించబడిన ఈ లక్ష్యాల సాధనకు కృషి చేస్తూ, నేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ ( న్ ఎం ఎం) కోసం పద్ధతులను అభివృద్ధి చేయడానికి మరియు రూపొందించడం కోసం కేటాయించబడింది. మెంటరింగ్ అనేది వృత్తి లేదా వృత్తిపరమైన అభివృద్ధికి సంబంధించిన జ్ఞానం యొక్క అనధికారిక/అధికారిక ప్రసారం ఇది అబిఆశకుల కోసం, మెంటార్ అనే వృత్తి విషయ నిపుణులు జరిపే ఒక మానసిక సామాజిక మద్దతు ప్రక్రియ. ఇది అభాసకుల సామర్థ్యాన్ని పెంపొందించడంలో మరియు కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌ను ప్రోత్సహిస్తుంది. ఇక్కడ మెంటార్, గురువు మరియు సలహాదారు పాత్రను మరియు మెంటీ అభాసకుల పాత్రను పోషిస్తారు. ఈ ప్రక్రియలో అభ్యసనం, అభ్యసించిన దానిని , ఇతరులకు పంచడం మరియు వృత్తిపర నిపుణుల పరస్పర సామర్థ్య పెంపుదలకు భాగస్వామ్యం కల్పించడం జరుగుతుందినేషనల్ మిషన్ ఫర్ మెంటరింగ్ (న్ ఎం ఎం ) లోగో అనేది మెంటార్ (గురువు మరియు సలహాదారు) మరియు మెంటీ అభ్యాసకుల మధ్యగల సహకారాన్ని సూచిస్తుంది. పరస్పర వృత్తిపరమైన అభివృద్ధి కోసం సామర్థ్యం పెంపుదల దిశగా జరిగే అభ్యాసం, ఇతరులకు ప్రతిబింబించడం మరియు అందరినీ భాగస్వామ్యం చేయడం వంటి స్ఫూర్తి దాయకమైన అంశాలను పెంపొందించుకోవడం కోసం మెంటారింగ్ అనే ప్రక్రియ జరుగుతు ఒదని ఈ లోగో సూచిస్తుంది. దీని లోని నారింజ రంగు సానుకూలత, ఆశావాదం, చైతన్యం, ఉత్సాహం మరియు వెచ్చదనాన్ని ప్రతిబింబిస్తుంది, మరియు రాయల్ బ్లూ కలర్ జ్ఞానం, విశ్వసనీయత, విశ్వసనీయత మరియు బాధ్యతను సూచిస్తుంది. పెసర ప్రభాకర్ రెడ్డి- జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మరియు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతప్రస్తుత తరుణంలో విద్యావ్యవస్థలో నెలకొన్న అనేక సవాళ్ల కోసం ఉపాధ్యాయులకు కొత్త పరిష్కారాలు అవసరం. దీనిలో భాగంగా వృత్తిపరఅ భివృద్ధి, సమాజ శ్రేయస్సు ను కోరే జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులను కేంద్ర ప్రభుత్వం మెంటారింగ్ అనే ప్రక్రియ లో భాగస్వాములను చేయడం ఆనందంగా ఉంది. జీవ శాస్త్రం బోధనా పద్దతులు, డిజిటల్ పరిజ్ఞానం, ఉపాధ్యాయుల వృత్తిపర అభివృద్ధి, ఉపాధ్యాయులు తమ తమ వ్యక్తిగత నైపుణ్యాలను వృద్ధి చేసుకోవడం కోసం నా వంతు బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తాను. ఈ సందర్భంగా పెసర ప్రభాకర్ రెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, రిజియనల్ జాయింట్ డైరెక్టర్ ( ఆర్ జె డి ) సత్యనారాయణ రెడ్డి, ఎ ఎం ఓ రవి కుమార్, ఉపాధ్యాయులు ధనమూర్తి, నరేందర్, శోభన, కృష్ణకళ, విజయ లక్ష్మీ గోపమ్మ, శ్రీనివాస రావు, రఘుబాబు, హమీద్, గంగా ప్రసాద్, హనుమంతు, శేష ఫణి, నాగేశ్వర రావు, ప్రసాద్, శ్యామ్ కుమార్, గంగాధర్ అభినందించారు.



# మహిళ ఎదుగుదలను చూసి ఓర్వలేకే విమర్శలు

## -తాత మధు పై మండిపడిన దొబ్బల సౌజన్య

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**
మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్క పై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని



దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీ పై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం

**- డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్.**

**- ఎత్తిపోతల పథకము ట్రయల్ రన్ నిర్వహించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ .**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



వేంసూరు,గూడూరు ఎత్తిపోతల పథకము ట్రయల్ రన్‌ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నిర్వహించినారు. ఈ సందర్భంగా మట్ట మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టు 3700 ఎకరాలకు నీరు అందుతుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం,ఈ లిఫ్ట్ ద్వారా పంట పొలాలు సస్యశ్యామలం అవుతాయి అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు,వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రగ్గులు పంపిణి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**




నవ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పెనుబల్లి మండలం, రంగారావు బంజర గ్రామం లోని పేద హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలకు రగ్గులు పంపిణి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గాదె నరసింహారెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ సమాజం లోని పేద బడుగు వర్గాలకు చేసే సేవ మాధవ సేవతో సమానము అన్నారు.2018 నుండి సంస్థ అధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు . ఈ కార్యక్రమానికి కావలసిన ఆర్ధిక సహాయం 15,000 రూపాయలు నవభారత్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి దుద్దేపూడి గ్రామానికి చెంది ప్రస్తుతం అమెరికా కి చెందిన యూనివర్సిటీ లో డ్రగ్ సైంటిస్ట్ గా పని చేస్తున్నా డాక్టర్ . నాగరాజు మిరియాల సంస్థకు అందించారు. వారిని సంస్థ ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమం లో సంస్థ కార్యవర్గ సభ్యులు రిటైర్డ్ ఉపాధ్యాయుడు. టీ . వీ రామారావు, బొల్లిపోగు సురేష్, మాదిరాజు పుల్లారావు,సురేంద్ర సింగ్, బోలె పాషా పాల్గొన్నారు.

# చుంచు స్వరూప మృతదేహానికి నివాళులర్పించిన

## -పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని తిమ్మకపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ చుంచు కోటయ్య గారి సతీమణి చుంచు స్వరూప గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ వారి సగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ తరపున మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తాటికొండ కిరణ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్ర వెంకన్న పత్తి నాగేశ్వరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ బెల్లం రమేష్ కుమ్మరి కుంట్ల నాగరాజు గుగ్గిల అంబేద్కర్ సిరిగద్దె ఉపేందర్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండలంలో బీఆర్ఎస్‌కు షాక్

## -కాంగ్రెస్ పార్టీలోకి ఎర్రుపాలెం బిఆర్ఎస్ నాయకులు

## -కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**





మధిర నియోజకవర్గంలో ఎర్రుపాలెం మండలం నుండి బిఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ ఎదురైంది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఎర్రుపాలెం మండలం లోని వివిధ గ్రామాల నుండి వందలాది మంది, బీఆర్ఎస్ మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి , ఆదివారం ఎర్రుపాలెం మండలం సకినవీడు గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావ రామకృష్ణ, మాజీ ఎంపీపీ చావా అరుణ, మాజీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు, సొసైటీ చైర్మన్లు మూల్పురి శ్రీనివాసరావు, శెట్టిపలి. మదనమోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకోటేశ్వరరావు, మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి, శివాజీ, మూల్పురి స్వప్న, మాజీ ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సమావేశానికి మహిళలు బట్టి విక్రమార్కకు స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు .ఈ సంద ́ర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాగద్వేషాలు లేకుండా మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడ —నికి అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అవకాశం వచ్చే విధంగా ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించిన మధిర ప్రజల రుణం తీర్చుకోవడానికి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయాలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు తలెత్తుకుని తిరిగే విధంగా రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తానని చెప్పారు. నాగార్జునసాగర్ టెయిలెండ్ థర్డ్ జోన్ లో ఉన్న ఎర్రుపాలెం వ్యవసాయ భూములను రెండో జోన్లోకి తీసుకువచ్చానని, త్వరలో ఆ పనులకు టెండర్ పిలువనున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ఎర్రుపాలెం, మధిర మండలంలోని కొన్ని గ్రామాలు, సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మరి కొన్ని గ్రామాలకు సాగర్ జలాలు అందించడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మధిరలో పాల విప్లవం తీసుకురావడానికి ఇందిరమ్మ డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మధిరలో రానున్న పాల విప్లవంతో ఈ నియోజకవర్గ దేశంలోనే ఆదర్శంగా నిలువబోతుందని వెల్లడించారు. నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇప్పించడానికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి యరమల. రామచంద్రారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు. వెంకట కృష్ణారావు,యరమల పూర్ణచంద్రారెడ్డి, మీడియా చైర్మెన్ మల్లెల లక్ష్మణరావు, మండల నాయకులు షేక్ ఇస్మాయిల్, పసుపులేటి వెంకటనారాయణ,రాజీవ్ గాంధీ,యన్నం పిచ్చిరెడ్డి, కడియం శ్రీనివాసరావు,జి బాబురావు, జాన్ బాషా, షేక్ సాబాషా, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితర నాయకులు పాల్గొన్నారు.

---

# ఆత్మీయ భరోసా నిబంధనలు సవరించండి

## -పేదరికానికి పని దినాలు కొలబద్ద కాదు

## -బికెఎంయు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వినతి

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం నిబంధనలు సవరించాలని జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలతో ముడిపెట్టి లబ్దిదారులను ఎంపిక చేయరాదని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు అనుబంధం) ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు వినతి పత్రం సమర్పించారు.ఆదివారం ఎర్రుపాలెం మండల పర్యటనకు వచ్చిన భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుత నిబంధనల ప్రకారం అనేక మంది అర్హులు లబ్దిదారులుగా ఎంపికయ్యే పరిస్థితి లేదని తెలిపారు.సెంటు భూమి లేని వారు వేలాది మంది 20రోజులు పాటు జాతీయ ఉపాధి హామీ పథకం పనికి హాజరు కానివారు ఉన్నారన్నారు.ఉపాధి హామీ పథకంలో సకాలంలో కూలీ డబ్బులు రానందున వ్యవసాయ కార్మికులు వ్యవసాయ పనులకు వెళు —్నారని ఈవిషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు.పేదరికానికి ఉపాధి హామీ పని దినాలు కొలబద్ద కాదని వెంకటేశ్వరరావు ఉప ముఖ్యమంత్రికి వివరించారు.సానుకూలంగా స్పందించిన భట్టివిక్రమార్క పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.వినతి పత్రం సమర్పించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెరుమాళ్లపల్లి ప్రకాషరావు, తలారి రమేష్.తదితరులు ఉన్నారు.

# నిరుపేద కుటుంబం నిత్యవసర సరుకులు పంపిణీ

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఎన్టీఆర్,జీవీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నేలకొండపల్లి మండలం లోని ఆచార్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కు రెండు నెలల కు సరిపడ నిత్యవసర సరుకులను సేవా సమితి ప్రతినిధులు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సేవా సమితి ఆధ్వర్యంలో మారుమూలలలో కూడ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిరుపేదలకు అండగా నిలువనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులకు,వృద్ధులకు సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గురిజాల వెంకటేశ్వర్లు,షేక్ అబ్దుల్, పసుపులేటి సతీష్, సత్యాల గోపి,పార్థు, పసుపులేటి శివ తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపురం చెరువు నీటిని బయటకు వెళ్లకుండా రక్షణ కల్పించాలి

## -వేసవిలో నీటి ఎద్దడి నుండి కాపాడాలి

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



జనవరి 20 ఖమ్మం నగరం ఖానాపురం హవేలి 7వ డివిజన్ పరిధిలో ఖానాపురం చెరువు కి రక్షణ కల్పించాలని మున్సిపల్ కమిషన్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఖానాపురం హవేలి సిపిఎం పార్టీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లా డుతు ఖానాపురం చెరువు వల్ల పాండురంగాపురం, ఖానాపురం, టేకులపల్లి, ఇండస్ట్రిరియా ప్రాంతాలకు వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఉపయోగపడుతుంది అలాంటి చెరువు నీ అలుగు పగులకొట్టి నీటిని బయటికి పంపిస్తున్నారు దాని వల్ల రాబోయే వేసవి కాలంలో బోర్లు, ఆ ప్రాంత ప్రజలకు నీటి ఏడ్డది ఏర్పడే అవకాశం ఉంది ఈ చెరువు అలుగుని పరిశీలించి నీటిని బయటికి పోకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో హవేలి నాయకులు పాల్గొన్నారు.

# పువ్వాడ నగర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 20 రఘునాథపాలెం మండల కేంద్రంలోని పువ్వాడ నగర్ గ్రామానికి చెందిన తుమ్మెట్ల లక్ష్మి కి అనారోగ్య నిమిత్తం ముఖ్యమంత్రి సహానిది సీఎం రిలీఫ్ ఫండ్ కి ఆరోగ్య అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు 26,500 రూపాయలను మంజూరు చేసి నేడు రఘునాథపాలెం మండల నాయకులు దిరిశాల వెంకటేశ్వరావు, భూక్యా బాలాజీ, ధరావత్ రామ్మూర్తి పాల్గొని వారికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, నూతన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కళాకారుల రథ చైతన్యయాత్ర

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని. అన్ని మండలాల్లో కళాకారుల చే రథచైతన్య యాత్రను ప్రారంభించారు . గ్రామాలలో ప్రజలను చైతన్యం చేస్తూ రాజ్యాంగపరంగా మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటాను సాధించటానికి గ్రామాలలో కళాకారులు ప్రజలను చైతన్య పరుస్తూ కళాకారుల ప్రచార రథయాత్ర సోమవారం తిరుమలాయపాలెం మండలంలో ప్రారంభం కాబోతుంది . కళాకారుల రథచైతన్య యాత్ర బీరోలు గ్రామం నుండి ప్రారంభమై ఎర్రగడ్డ తో ముగుస్తుంది కావున కళాకారుల రథయాత్రను అన్ని గ్రామాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గోవింద సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు అలాగే ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు – లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




# కొలిమిలోని కత్తులు - సవ్యసాచి కవితలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఈమధ్య ఒక పుస్తకం చదివాను దాని పేరు "రెండే వర్ణాలు" రాసింది సవ్యసాచి. ఈ పుస్తకంలో ముందుమాట రాసిన కొలకలూరి ఇనాక్ గారి వ్యాఖ్యలు నాకు ఒకింత ఆశ్చర్యాన్ని కలిగించాయి. దానితోపాటు ఈ పుస్తకంపై ఆసక్తిని పెంచాయి. ఇనాక్ గారి ముందు మాటలో " ఈ పుస్తకాన్ని చేతికి తీసుకుంటారా? చేయి కాలిపోతుంది...తాకితే దగ్ధం అవుతారు" అని. నిజమా ? ఇది అతిశయోక్తి అనిపించినా ..అంతటి పెద్దాయనను శంకించే సాహసం చేయక త్వరగా సవ్యసాచి పుస్తకాన్ని చదవడం మొదలుపెట్టాను. మొదట కవితలోనే నాకర్థమయింది ఆచార్య ఇనాక్ గారు ఇతని కవిత్వాన్ని "అగ్నిశిఖ" అని ఎందుకన్నారో. ఈమధ్య సాహితీ ప్రపంచంలో సాహిత్య అభిమానులు ఎక్కువైనందుకో లేక సోషల్ మీడియా పుణ్యమో తెలియదు గానీ గుట్టలు గుట్టలుగా కవులు తయారవుతున్నారు. వారికి తోచిన విధంగా రాసిపడేసి వాటిని జనాలపై బలవంతంగా రుద్దుతున్నారు. కవులు ఎక్కువై కవిత్వం పల్చబడుతున్న సందర్భాలను ఎక్కువగా గమనిస్తున్నాం. అసలు సిసలు కవిత్వం రాసేవారిని వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. అటువంటి నికార్సైన కవిని, కవిత్వాన్ని 'రెండే వర్ణాలు' పుస్తకాన్ని చదువుతున్నప్పుడు అనుభూతి కలిగింది. ఎన్ని పుస్తకాలు లేదా ఎన్ని రచనలు రాశామన్నది కాదు రాశి కంటే వాసి ముఖ్యం కదా !ఈ పుస్తకంలో మొత్తం 59 కవితలు ఉన్నాయి. కవి అనేవాడు ప్రజల గొంతుక, పీడితుల, బాధితుల గొంతుక, పేదల అనాథల అన్నార్తుల గొంతుకై కనిపిస్తాడు శ్రమజీవుల శ్వేదమై స్వచ్ఛంగా నిలుస్తాడు అటువంటి అభివ్యక్తి, ఆర్ధతను సవ్యసాచి కవిత్వంలో చూశాను. రెండే వర్ణాలు లో కవి ప్రపంచాన్ని చదివాడు. ఇక్కడున్నవి 'రెండే వర్ణాలు ఒకటి పొద్దై పొడిచేది, ఇంకోటి ఆ పొద్దున తుడిచేది " అని. శ్రామిక వర్గం ఒకవైపు..దోపిడీ వర్గం ఇంకోవైపు //విశ్వమంతా రెండే వర్ణాలని //చెమటల జలాలు పారించే జాతొకటిఅ ఫలితాలు హరించే జాతోకటాడు' కవి సవ్యసాచి "కాటి కాపరి" కవితలో కాలయముడిలా విరుచుకుపడ్డాడు. శవంతో శవాలతో శ్రమిస్తున్న కాటుడ్ని //బూడిద రాశులు సంచరించు శివుణ్ణి // మీ ఆఖరి మజిలీలో వినబడే కరుణ రసాన్ని // ఎండమావి కలలా కాలుతున్న వసంతాన్ని //ఆఖరి స్వప్నాన్ని// నేను నిత్యాగ్నిహోత్రుణ్ణి అని విశ్వరూపం చూపించాడు కవి సవ్యసాచి. "నెత్తురు చిత్రం" కవితలో కాగి ఆవిరయ్యింది " అంటాడు. ఏమి భావుకత ! చాలా రోజుల తర్వాత చిక్కటి కవిత్వాన్ని చదువుతున్న అనుభూతిని పొందాను. సవ్యసాచి కవితలు చదువుతున్నప్పుడు ఏదో తెలియని తన్మయత్వం చెందుతాము, భావోద్వేగానికి గురౌతాము. ఈ కవి ఎదురుగా ఉంటే ఒక్కసారి అతన్ని గట్టిగా గుండెకు హత్తుకోవాలనిపిస్తుంది. కొన్ని కవితలు చదివినప్పుడు ఆహా ! ఇది కదా కవిత్వం అని గట్టిగా చప్పట్లు కొట్టాలని పిస్తుంది. ఇతని కవితల్లో డోసు ఎక్కువ...ఘాటు ఎక్కువ, ఒకేసారి అన్ని కవితలు చదవలేము సుమా! రెండు మూడు కవితలు చదివగానే మెదడు మొద్దు బారి పోతు ంది నాలుగో కవిత చదవడం కష్టం, ఎందుకంటే అంత కుముందు చదివిన కవితలలోని వస్తువు మన ఆలోచనల్లో వెంటాడుతుంది, ఒక పట్టాన వదిలిపెట్టదు దాని గురించే ఆలోచించేలా చేస్తుంది. ఆ ఆలోచనలు నిత్యం వెంటాడుతూ ఉంటాయి. గాఢమైన కవిత్వం యొక్క లక్షణం ఇదే ! ఇలా జరిగిందంటే కవి లక్ష్యం నెరవేరినట్టే. సవ్యసాచి మనుషుల్ని చదువుతాడు. మనసు లోతుల్ని తడుముతాడు, దానిని ఆర్తిగా తన కవిత్వంలో పరుచుతాడు, దానిని పొరలు పొరలుగా పంచనామా చేస్తాడు. ఎదుటివారి బాధలలో తను జీవించి..శ్వాసించి వాటిని పదునైన అక్షరాయుధాలుగా మారుస్తాడు. "అమ్మ- అక్షరం " కవిత అమాంతం మనల్ని హత్తుకుంటుంది అమ్మను అక్షరాన్ని పోల్చిన విధానం అద్వితీయం. అమ్మ అన్నం తినిపిస్తే //అక్షరం అజ్ఞానాన్ని తినేసింది //అమ్మ నడకలు నేర్పితే //అక్షరం జాగృతం వైపు నా అడుగైంది//అందుకే నాకు అక్షరం చూస్తే అమ్మను చూసినట్లు ఉంటుంది //అమ్మే అక్షరమై లాలిస్తున్నట్లు ఉంటుంది " అంటాడు ఆహా ఏమి అభివ్యక్తి ?ఏమి భావుకత..అందరూ ఒప్పుకోవాల్సిందే...మెచ్చుకొని తీరాల్సిందే ..అదే సవ్యసాచి. ఈ కవి చాలా మొండోడు...ధైర్యవంతుడు కూడా ! ఎందుకంటే ..ఎవరైనా ఈ దేశ జెండాకు నేను సెల్యూట్ చేయలేను 'అని అనగలరా ?రాయగలరా ? కానీ ఇతను రాశాడు. తను రాసిన 59 కవితల్లో ఈ కవిత ఒకటి..." ఆరు దశాబ్దాల చరిత్రలో అణగారిన మనిషితనాన్ని చూస్తూ ఈ జాతి జెండాకు నేను సెల్యూట్ చేయలేను.. క్షమించండి "అంటాడు " పెవ్మెంట్లపై ..నడిరోడ్లపై ప్రవహిస్తున్న ...గాయాల.కన్నీళ్ల ...కాయలను చూస్తూ ..నేనీ దేశ జండాకు వందనం చేయలేను.. క్షమించండి " అంటాడు కవి. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఈ పుస్తకంలోని ప్రతి కవిత ఒక నిప్పు కణమే...కవితా ప్రియులు తప్పక చదవాల్సిన పుస్తకం "రెండే వర్ణాలు" . సవ్యసాచి కవిత్వం అంటే సామాజిక వ్యధలపై విరుచుకుపడే కవిత్వం ....దోపిడీ వర్గాలపై విజృంభించే కవిత్వం. అందరి బాధలను ఆబగా ఆవహించి కలం నోటితో రక్తాక్షరాలను చిమ్మిన కమ్యూనిస్టు ..సవ్యసాచి. కవి సవ్యసాచి వృత్తి బ్యాంకు ఉద్యోగి. క్షణం తీరిక లేకుండా ఉండే తను తనకు దొరికిన పరిమిత సమయంలో ఇటువంటి అభివ్యక్తి కలిగిన రచనలు చేస్తూ మరో చేత్తో రంగులు అద్దుతూ అద్భుతమైన కళాఖండాలను చిత్రిస్తూ పలువురి ప్రశంసలు పొంది 'సవ్యసాచి'గా సార్ధక నామధేయుడయ్యాడు. త్వరలో "నగ్న దేశం"రచనతో మన ముందుకు వస్తున్న సవ్యసాచి ..తెలుగు నుంచి ఆంగ్లంలోకి – ఆంగ్లం నుంచి తెలుగులోకి 'అనువాద రచనలు చేస్తూ ఈ మధ్యనే ప్రముఖ కవి అన్నవరం దేవేందర్ రాసిన "వరి గొలుసులు" ను ఆంగ్లం లోకి "గ్రెయిన్ చైన్స్ " గా అద్భుతంగా అనువాదం చేసి పలువురి ప్రశంసలు పొందాడు. వినూత్న రచనా శైలితో పాఠకుల అభిమానాన్ని చూరగొంటున్న కవి సవ్యసాచి కలం నుండి మరిన్ని మంచి రచనలు రావాలని కోరుకుంటున్నాను.



షేక్ నయీమ్ పాష, ఖమ్మం .
ఫోన్ : 9908916783

# గ్రామ సభల వద్ద హెల్ప్ డెస్క్ దరఖాస్తులు అందించండి

## –జాబితాలో అనర్హులు ఉంటే ఆధారాలతో ధరఖాస్తులు చేయాల్సిందే

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సంక్షేమ పథకాలకు సంబంధించిన జాబితాలో పేర్లు రానీ వారు గ్రామ సభలో వద్ద ఏర్పాటు చేయనున్న హెల్ప్ డెస్క్ లో దరఖాస్తు లు అందించాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయం లో ఆదివారం పంచాయతీ కార్యదర్శుల తో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ... పథకాలకు దరఖాస్తులు ఇవ్వలేని వారికి మరో సదావకాశం కల్పించారని అన్నారు. ప్రతీ పంచాయతీ వద్ద జరిగే గ్రామ సభల వద్ద నే హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాబితాలో ఉన్న అర్హుల నుంచి బ్యాంకు ఖాతాల నెంబర్లు,ఆధార్కార్డుల నెంబర్లు సేకరించాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం నాలుగు సంక్షేమ పథకాల కు లబ్దిదారుల గుర్తింపు సర్వే సకాలంలో పూరి చేయాలని ఆదేశించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగే గ్రామ సభలకు అన్ని సిద్ధం చేసి ఉంచాలని పేర్కొన్నారు.హెల్ప్ డెస్క్ ఇవ్వలేని పక్షంలో గ్రీవెన్స్ లో దరఖాస్తులు అందించాలని సూచించారు. దరఖాస్తులను జిల్లా అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. పథకాలకు సంబంధించిన జాబితాలో అనారోగ్యం ఉంటే వారిపై అభ్యంతరాలు తెలిపే వారు ఖచ్చితంగా ఆధారాలతో జరిపిస్తూ చేయాల్సిందే అని అన్నారు.ఈ సమావేశంలో తహసిల్దార్ మాణిక్ రావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు,బి.రవి,పంచాయతి కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.





# దోషులను సిక్షించాలి వైరా మండల ఎమ్మార్పీఎస్ నాయకులు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**

మాల మానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జూపాకసుదీర్ పై రాజ ద్రోహం కేసు నమోదు చెయ్యాలి రామ్మూర్తి లాంటి మానవ మృగాలను తెలంగాణ ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్ సంఘాలు మండిపడ్డాయి. రామ్మూర్తి పై వైరా పిఎస్ లో కేసు నమోదు చేయాలని వైరా ఎస్సై గారికి ఎమ్మార్పీఎస్ ప్రతినిధుల బృందం పిటిషన్ ఇవ్వడం జరిగింది. గత 30 సంవత్సరాలుగా మాదిగలకోసం సమాజం కోసం తమ కుటుంబాన్ని పక్కనపెట్టి.ఎస్సీలు లో ఉన్న 59 ఉప కులాలకు సమన్యాయం జరగాలని అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా సమాజం కోసం ఎన్నో పోరాటాలు చేసి దళిత పీడత కులాల గుంతై ఈ సమాజానికి పెద్దన్న మందకృష్ణ మాదిగ గారిని. సంపుతమని ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తున్న సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రజాస్వామ్యం మేధావులు అందరిని బెదిరిస్తున్న మాలల్లో ఉన్న కొంతమంది స్వార్థపరులు. మాల మానాడు నాయకుల తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకుంటారంటూ ఎమ్మార్పీఎస్ పీడత వర్గాల సమాజం హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో కోట కోటేశ్వరరావు కారుమంచి వెంకన్న కర్ష రమేష్ మోదుగు రమేష్ కంచర్ల వెంకటేశ్వర్లు ఇండ్ల వెంకటేశ్వర్లు మాగంటి బాబురావు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర్లకు ప్రాధాన్యత కల్పించాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




స్థానిక సంస్థల ఎన్నికలలో కుమ్మర్ల కు ప్రాధాన్యత ను కల్పించాలని సంఘం మండల అధ్యక్షురాలు కొలిపాక నాగమణి కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ...అన్ని రాజకీయ పార్టీలలో తమ సంఘం కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.జడ్పీటీసీ,ఎంపీపీ, ఎంపీటీసీ,సర్పంచ్ ల స్థానాలలో అవకాశం ఇవ్వాలని కోరారు.స్థానిక సంస్థల తో పాటు, రాజకీయ పార్టీల హోదాలలో ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను ఇచ్చి హోదా కల్పించాలని కోరారు.తమ న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాక్షుడు కొలిపాక వెంకటేశ్వర్లు,జాయింట్ సెక్రటరీ తిగుళ్ల అనిల్, కోశాధికారి జీ.ఉపేందర్. కార్యదర్శి తిగుళ్ల సత్యం తదితరులు పాల్గొన్నారు.

# విధులకు గైర్హాజరవుతున్న కార్మికులకు షాక్ ఇచ్చిన యాజమాన్యం

## - సింగరేణి వ్యాప్తంగా 105 మంది కార్మికులు డిస్మిస్

## -అనేకసార్లు కౌన్సెలింగ్ ఇచ్చిన తీరు మార్చుకొని కార్మికులు

కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్) - సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు తరచూ విధులకు గైరుహాజులవుతున్న వారికి యాజమాన్యం పెద్ద షాక్ ఇచ్చింది. ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ యాజమాన్యం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం ఎంతగానో ఆరాటపడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు గైరహాజరవుతున్న కార్మికులను, ఉద్యోగులను తప్పనిసరిగా విధులకు హాజరు కావాలంటూ అనేకసార్లు యాజమాన్యం హెచ్చరించింది. అయినా కార్మిక వర్గంలో మార్పు లేకపోగా అదే క్రమంలో విధులకు డుమ్మా కొడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని విధు లకు గైర్హాజరవుతున్న కార్మికులకు ఉద్యోగులకు పలుమార్లు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ వారిలో మార్పు కనిపించడం లేదని అన్ని ఏరియాలో ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా వారిలో మార్పులు రాకపోవడంతో 105 మంది కార్మికులను డిస్మిస్ చేసింది. డిస్మిస్ చేసిన కార్మికుల్లో మార్పులు వచ్చి ఉంటే 45 రోజుల లోపల దరఖాస్తులు చేసుకోవాలని వాటిని




పరిశీలించిన అనంతరం తిరిగి ఉద్యోగంలోకి తీసుకునే అవకాశం పరిశీలించునుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా కార్మిక వర్గాన్ని సమానత్వం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది.

# ఐ.ఎన్.టి.యు.సి ముఖ్య కార్యకర్తల సమావేశం





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)- సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ , ఐ.ఎన్.టి.యు.సి కేంద్ర కమిటీ నాయకులు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా , ఉద్యోగుల పిల్లల డిపెండెంట్ ఉద్యోగ వయోపరిమితి 35 సంవత్సరముల నుండి 40 సంవత్సరం వరకు సాధించామని , ప్రైవేట్ ఓబీ రిమూవల్ కంపెనీలలో స్థానికులకు 80 % శాతం ఉద్యోగాలు , సింగరేణిలో కాంట్రాక్ట్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ ఇప్పించామని , నూతనంగా జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు లీవ్స్ ఇప్పించామని , అప్రెంటిస్ ట్రైనింగ్ ఉద్యోగులకు ఎక్కడి వారికి అక్కడే ట్రైనింగ్ ఇచ్చే విధంగా యాజమాన్యాన్ని ఒప్పించామని తెలియజేశారు. ఐఎన్.టియుసి యూనియన్ సింగరేణి కార్మికుల సొంత ఇంటి కల, ఉద్యోగుల అలవెన్స్ లపై ఆదాయ పన్ను రద్దు చేపించే విధంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఐఎన్.టియుసి యూనియన్ సంస్థ పరిరక్షణ , ఉద్యోగుల సంక్షేమం, ఉద్యోగుల నూతన హక్కుల సాధనలో ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన పోరాటం చేస్తుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్ , మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, రావి నాగేశ్వరరావు , పోశం శ్రీనివాస్ , కొమురయ్య , ప్రసన్న, రామారావు బాలాజీ నాగేశ్వరరావు ,చెన్నకేశ వరావు, సీతారాం, కోటి ,దావూద్,పొట్టి కిరణ్, రెడ్డి, రాజు శ్రీధర్, బాలకృష్ణ ,సురేష్, మురళి, భాష ,శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, లక్ష్మణరావు, శ్రీనివాస్ , రాము ,షరీఫ్, తదితరులు పాల్గొన్నారు,

# మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి



## -వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

వైరా టౌన్ (సూర్య న్యూస్ ):- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పై భౌతికంగా వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని ఆదివారం మండల పోలీస్ స్టేషన్లో ఎమ్మార్పీఎస్ మండల నాయకులుఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు కోటా కోటి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులుగా మాల మహానాడు నాయకుడు మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమని ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను మేధావులను ప్రజాస్వామ్యవాదులను తప్పుపడుతూ మాట్లాడటం పై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే పసుల రామ్మూర్తిని అరెస్టు చేయాలని పోలీస్ అధికారులను కోరడం జరిగిందని అన్నారు. ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలను రెచ్చగొడుతూ ఉన్మాదంతో మాట్లాడే వారిని సభ్య సమాజం గమనిస్తుందని గుర్తుం చుకోవాలన్నారు. మాల మహానాడు నాయకుల తీరును మార్చుకోకపోతే పీడిత వర్గాల సమాజం చేతుల్లో మూల్యం చెల్లించుకు ంటారంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కారుమంచి వెంకన్న, కరిసరమేష్,మోదుగు రమేష్,కంచర్ల వెంకటేశ్వర్లు,ఇండ్ల వెంకటేశ్వర్లు, మాగంటి బాబురావు పాల్గొన్నారు.

# కష్టమర్ల నమ్మకాన్ని చూరగొనాలి

## - ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు

## -శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాసులు





ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: భూమిని నమ్ముకుంటే ఎన్నడు నష్టం వాటిల్లదని, నేడు భూమి మీద పెట్టిన పెట్టుబడులు భవిష్యత్తుకు భరోసాగా నిలుస్తు ందని ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మ ంలోని కోణా ర్క్ హోటల్లో వెంకటేశ్వర గార్డెన్స్ అండ్ ఎస్టేట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్ట చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఏజెంట్ఈ కస్టమర్లకు జరిగిన అవగాహన సదస్సులో ప్రముఖ మోటివేటర్ డాక్టర్ నంది రామేశ్వరరావు క్లాసులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థిరాస్తులు మొక్కలు లాంటివని మొక్కలు వృక్షాలుగా ఎదిగినట్టు స్థిరాస్తుల విలువ పెరుగుతూ ఉంటుందన్నారు. భూమి మీద పెట్టుబడి పెడితే భరోసాగా బతకచ్చు అన్నారు. రోజురోజుకు మారుతున్న కాలాన్ని దృష్ట్యా భూమి మీద పెట్టుబడులు ఎంతో శ్రేయస్కరం అన్నారు. ఏజెంట్లు కస్టమర్ల నమ్మకాన్ని చూరగొనే విధంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డైరెక్టర్లు బట్టు వీరన్న, ఆదినారాయణశర్మ, పి నరేష్ బాబు, పుష్పలత, మణి, కాశీరాం, మార్కెటింగ్ మిత్రులు, సంస్థ ఏజెంట్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన



హైదరాబాద్ - సూర్య, ( మేజర్ న్యూస్) అర్హత గల ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని.. ప్రజలు ఎవరూ అపోహలకు గురి కావద్దన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. జనవరి 26నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న పథకాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని.. ఇంకా ఏ లిస్ట్ తయారు కాలేదని.. ప్రజలు అపోహలు పడవద్దని గ్రామ సభలోనే అర్హులను ఎంపిక చేస్తారని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇటు మంత్రి జూపల్లి కృష్ణారావు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.